

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news








PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

| కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 5 సంచిక : 72 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | ఆదివారం 09-08-2026 |
|---|---|---|---|---|---|


## గొడ్డలి పార్టీ నిరసనల్లో ఒక్కరైనా...

# డీఎస్సీ అభ్యర్థి ఉన్నారా..?

### ప్రజల్ని ఇబ్బంది పెట్టేలా చేసే నిరసనలను ఏమాత్రం ఉపేక్షించబోం..

### చట్ట వ్యతిరేకంగా ఏం చేసినా ఉపేక్షించబోం...

- ప్రజల్ని ఇబ్బంది పెట్టేలా బస్టాండ్‌లు, రహదారుల వెంట నిరసనలు అంటే..
- ప్రభుత్వం ఊరుకోదని వైసీపీ నేతలకు స్పష్టం చేశారు..
- గొడ్డలి పార్టీ నిరసనల్లో రౌడీలు తప్ప ఒక్కరైనా డీఎస్సీ అభ్యర్థి ఉంటున్నారా?
- కర్నూలు నగరంలో కదం తొక్కిన వారంతా మెగా డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులే
- ఈ ఆగస్టు నెలాఖరులోగా రెండు ప్రధాన ప్రాజెక్టులు ప్రారంభిస్తాం
- ఎగువ ప్రాంతాల్లో వర్షాల వల్ల రెండు రోజుల్లో శ్రీశైలం జలశయం నిండే అవకాశం
- నాగార్జున సాగర్‌కూ నీరు వచ్చే అవకాశం ఉంది : సీఎం చంద్రబాబు



**అమరావతి :** ప్రజాస్వామ్య బద్ధంగా నిరసనలు చేసుకునే హక్కు ఎవరికైనా ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టేలా చేసే నిరసనలను ఏమాత్రం ఉపేక్షించబోమని వైసీపీ నేతలను ఆయన హెచ్చరించారు. చట్ట వ్యతిరేకంగా ఏం చేసినా ఉపేక్షించబోమన్నారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టేలా బస్టాండ్‌లు, రహదారుల వెంట నిరసనలు అంటే ప్రభుత్వం ఊరుకోదని వైసీపీ నేతలకు స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ నిరసనల్లో రౌడీలు, గంజాయ్ బ్యాచ్ తప్ప ఒక్కరైనా డీఎస్సీ అభ్యర్థి ఉంటున్నారా? అని సీఎం ప్రశ్నించారు. కర్నూలు నగరంలో ఈ రోజు (శనివారం) కదం తొక్కిన వారంతా మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులేనని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. గొడ్డలి పార్టీ చేసే నష్టం వల్ల.. ఐక్యంగా తమ ఆత్మగౌరవాన్ని డీఎస్సీకి ఎంపికైన ఉపాధ్యాయులంతా చాటారని చెప్పారు. ఈ ఆగస్టు నెలాఖరులోగా రెండు ప్రధాన ప్రాజెక్టులు ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు వివరించారు. వెలుగొండ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అనకాపల్లి వరకూ ఈ నెలలోనే సాకారమవుతాయని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని వచ్చే ఏడాది విశాఖ వరకూ తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే ఈ నెలలోనే అమరావతికి సంబంధించి రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభవుతాయని సీఎం చంద్రబాబు వివరించారు. సీడ్ యాక్సిస్ రహదారి ప్రారంభంతో పాటు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్స్ కూడా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వర్షాకాలంలోనూ రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాల వల్ల రెండు రోజుల్లో శ్రీశైలం జలశయం నిండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆ తర్వాత నాగార్జున సాగర్‌కూ నీరు వచ్చే అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వివరించారు. ఆర్థిక వ్యవహారాలపై విడుదల చేసిన శ్వేత పత్రం ప్రజల్లోకి బాగా వెళ్లిందని అన్నారు. ఈ ప్రజెంటేషన్ కోసం 10 గంటలు అధ్యయనం చేశానని ఆయన గుర్తు చేసుకున్నారు. ఇకపై ప్రతీ ఏడాది శ్వేతపత్రం విడుదల చేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. ఆర్థిక పరిస్థితిని వివరిస్తేనే ప్రజలు అర్థం చేసుకుంటారని సీఎం చంద్రబాబు వివరించారు.



## వివేకా కేసు..

### రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు వైఎస్ సునీతా

# సంచలన లేఖ

**కడప :** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు వివేకా కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి సంచలన లేఖ రాశారు. ఏడేళ్లు దాటినా ఈ కేసు మిస్టరీ ఇంకా తేలలేదని పేర్కొన్నారు. 'ఆ నాలుగు కీలక అంశాలపై' దర్యాప్తు జరగాల్సి ఒదేనని ఆమె విజ్ఞప్తి చేశారు. హత్య జరిగి ఏడేళ్లవుతున్నా ఇందుకు సంబంధించిన ఆయుధం ఇంకా దొరకలేదని తెలిపారు. వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తుపై సునీతారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. రూ.కోట్ల మనీ ట్రయల్, హత్య వెనుక ఉన్న 'పెద్ద కుట్ర' కోణాన్ని పూర్తిగా వెలికితీయాలని రాష్ట్రపతికి సునీతారెడ్డి విన్నవించారు. మరణవార్త బయటకు రాకముందే వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఎలా తెలిసింది? అని ప్రశ్నించారు. సీబీఐ అఫిడవిట్ ఆధారంగా ఈ కేసును విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో ఇంకా ఉన్న 'అస్పష్ట అంశాలపై' విచారణ జరిపించాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో గతంలో అప్పీల్ చేశానని ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ - తెలంగాణ సీఎంలు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డిలకు కూడా లేఖ ప్రతులను డాక్టర్ సునీతారెడ్డి పంపించారు.



## విజయ్ వర్సెస్ స్టాలిన్..

## డీలిమిటేషన్‌పై కొత్త...

# పోరాటం..!!

### తమిళ రాజకీయాల్లో లెక్కలు మారాయా?

తమిళనాడు రాజకీయాల్లో ఇప్పుడు ఓ ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. ఒకవైపు డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యంపై ఆందోళన చేస్తూనే.. మరోవైపు తమిళనాడు హక్కుల కోసం అందరం కలిసి పోరాడాలంటున్న టీవీకే అధినేత విజయ్‌కు షాక్ ఇచ్చారు డీఎంకే అధినేత స్టాలిన్. విజయ్ పిలుపును పక్కన పెట్టి సమావేశానికి దూరంగా ఉన్నారు. 57 మంది ఎంపీలున్న తమిళనాడులో విజయ్ ఏర్పాటు చేసిన సమావేశానికి 20 మంది మాత్రమే హాజరయ్యారు. సంఖ్య పరంగా ఇది భారీ హాజరు కాదు. కానీ రాజకీయంగా చూస్తే.. ఈ 20 మంది ఎవరన్నదే ఇప్పుడు అసలు లెక్క. ఇదే ఇప్పుడు తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర చర్చనీయయాంశంగా మారింది. విజయ్ పిలిచారు.. స్టాలిన్ రాలేదు. డీఎంకే ఎంపీలు రాలేదు. అన్నాడీఎంకే కూడా దూరంగానే నిలిచింది. మరోవైపు కాంగ్రెస్, వీసీకే, సీపీఐ, సీపీఎం, ఐయూఎంఎల్, ఎండీఎంకేకు చెందిన ఎంపీలు మాత్రం విజయ్‌తో కలిసి కూర్చున్నారు. అంటే విజయ్ పిలుపును పూర్తిగా తిరస్కరించిన పరిస్థితి లేదు. అదే సమయంలో అన్ని పార్టీలను ఒకే వేదిక పైకి తీసుకురావాలన్న లక్ష్యం కూడా పూర్తిగా నెరవేరలేదు. అందుకే ఈ సమావేశాన్ని విజయ్ విజయం అనీ.. వైఫల్యం అనీ

..2వ పేజీలో



## ఈనెలలోనే అమరావతికి సంబంధించి

# రెండు కీలక ప్రారంభాలు..!

- గొడ్డలి పార్టీ నిరసనల్లో ఒక్కరైనా డీఎస్సీ అభ్యర్థులు ఉంటున్నారా?
- బస్టాండ్‌లు, రహదారుల వెంట నిరసనలు చేస్తే ఉపేక్షించబోం
- "ఆర్థిక వ్యవహారాలపై విడుదల చేసిన శ్వేతపత్రం ప్రజల్లోకి బాగా వెళ్లింది
- వెలిగొండ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అనకాపల్లి వరకూ ఈనెలలోనే సాకారం
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వచ్చే ఏడాది విశాఖ వరకూ తీసుకెళ్తాం
- వర్షాకాలంలోనూ అమరావతి నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి:** చట్ట వ్యతిరేకంగా ఏం చేసినా ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టేలా బస్టాండ్‌లు, రహదారుల వెంట నిరసనలు చేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టంచేశారు. గొడ్డలి పార్టీ నిరసనల్లో రౌడీలు, గంజాయ్ బ్యాచ్‌లు తప్ప ఒక్కరైనా డీఎస్సీ అభ్యర్థులు ఉంటున్నారా అని మండిపడ్డారు. కర్నూలులో ఇవాళ కదం తొక్కిన వారంతా మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులేనని తెలిపారు. గొడ్డలి పార్టీ చేసే నష్టం వల్ల.. ఉపాధ్యాయులు ఐక్యంగా తమ ఆత్మగౌరవం

..2వ పేజీలో

## ఆపదలో ఆదుకున్న...

# 'తెలుగుదేశం' కుటుంబం



- ప్రాణాపాయ స్థితిలో జె.విజయ్‌కు వైద్య సాయం
- మానవత్వానికి నిదర్శనం టీడీపీ నరవ దంపంతులు
- టీడీపీ ఇంచార్జి యన్.రాఘవేంద్ర రెడ్డి
- రూ.2.54, 129.. లక్షల ఎల్.ఓ.సీ. మంజూరు..
- నరవ దంపతుల చేతుల మీదుగా లేఖ అందజేత

పెద్దకడబూరు ఆగష్టు 08, (పల్లెసాక్షి): ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ నిరుపేద కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచింది. పెద్దకడబూరు మండల కేంద్రానికి చెందిన జె.విజయ్ కుమార్ (35) తీవ్రమైన వాస్క్యులర్ వ్యాధితో గత తొమ్మిది నెలలుగా బాధపడుతున్నారు. అత్యవసరంగా శస్త్ర చికిత్స చేయాల్సి ఉండగా ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉండటంతో టీడీపీ నాయకులు చొరవ తీసుకున్నారు. జ గతప్ప విజయ్ పొట్ట భాగంలోని ప్ర ధాన రక్తనాళాలు పూర్తిగా మూసుకు పోవడంతో శరీరంలోని ముఖ్యమైన అవయవాలకు రక్తప్రసరణ సరిగా జరగడం లేదని వైద్యులు నిర్ధారిం చారు. ఆహారం తీసుకున్న ప్రతిసారీ తీవ్రమైన కడుపునొప్పి రావడంతో పాటు చేతులు,కాళ్లకు వాపు వస్తుండటంతో ప్రస్తుతం గంజి మాత్రమే తీసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కర్నూ లు, హైదరాబాద్, బెంగళూరులోని పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయిం చినా ఫలితం లేకపోవడంతో తమిళ నాడులోని వెల్లూరు ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. వెంటనే వాస్క్యులర్ సర్జరీ చేయాలని, ఇందుకు సుమారు " లక్షలు""వరకు ఖర్చవుతుందని వైద్యులు సూచించారు.మీడియా కథనాలతో స్పందన విజయ్ దీనస్థితిపై ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా,సోషల్ మీడియాలో కథనాలు రావడంతో విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి,టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ వెంటనే స్పందించారు.విషయాన్ని మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.జె.విజయ్‌కు అత్యవసర వైద్యం అవసరమని గుర్తించిన రాఘవేంద్ర రెడ్డి ముఖ్యమంత్రి కార్యాలయానికి ఎల్ఓసీ కోసం ప్రతిపాదనలు పంపించారు.స్పందించిన సీఎం కార్యాలయ అధికారులు రూ.2,54,129 ఎల్ఓసీని మంజూరు చేశారు.నిమ్స్‌లో సర్జరీకి ఏర్పాట్లు మంజూరైన ఎల్ఓసీ లేఖను శనివారం నరవ దంపతులు విజయ్ భార్య మారెమ్మకు అందజేశారు.జగతప్ప విజయ్‌ను ఆదివారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స కోసం చేర్పించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా





..2వ పేజీలో

# చదువుల్లోనే కాదు..జీవితమే...అసలు పరీక్ష..!!

విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సవాళ్లకు ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఐఐటీ ఢిల్లీ 57వ స్నాతకోత్సవంలో ప్రధాని మోదీ యువతకు కీలక సూచనలు చేశారు."క్యాంపస్‌లో సి లబస్ ఉంటుంది.. కానీ జీవితంలో సిలబస్‌కు వెలుపలే పరీక్షలు ఉంటా యి" అంటూ యువతను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జీవితా నికి నిర్దిష్టమైన ప్రశ్నపత్రం, ముం దుగా నిర్ణయించిన మార్గం ఉండ దని.. కొన్నిసార్లు అసలు ప్రశ్న ఏమిటో కూడా ఎవరూ చెప్పరని, దాన్ని తామే గుర్తించి పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు. శనివారం (ఆగస్టు 08) జరిగిన ఐఐటీ ఢిల్లీ 57వ స్నాతకోత్సవంలో 3,000 మందికి పైగా పట్టభద్రులు, వారిలో 587 మంది పీహెచ్‌డీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. గతంలో కోవిడ్ సమయంలో వర్చువల్‌గా విద్యార్థులతో మాట్లాడిన విషయాన్ని గుర్తుచేసుకున్న ఆయన.. ఈసారి వారిని ప్రత్యక్షంగా కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.

**డిగ్రీతో పాటు జ్ఞాపకాలను తీసుకెళ్తున్నారు...** విద్యార్థులు ఐఐటీ నుంచి కేవలం డిగ్రీ మాత్రమే తీసుకెళ్లడం లేదని ప్రధాని మోదీ అన్నారు. కలలు, స్నేహాలు, జ్ఞాపకాలు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, క్యాంపస్ అనుభవాలను కూడా జీవితాంతం తమతో తీసుకెళ్తున్నారని చెప్పారు. కళాశాలలో తొలి రోజు నుంచి స్నాతకోత్సవం వరకు విద్యార్థులు సాగించిన ప్రయాణాన్ని ప్రధాని గుర్తుచేశారు. మిడ్–సెమిస్టర్ పరీక్షలు, అసైన్‌మెంట్లు, ప్రాజెక్టులు, ప్రయోగశాలల్లో ఎదురైన సమస్యలు వంటి చిన్న చిన్న దశలే చివరకు విద్యార్థులను ఈ స్థాయికి తీసుకొచ్చాయని అన్నారు. కష్టమైన సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని ఐఐటీ విద్యార్థులు సంపాదించుకున్నారని ప్రశంసించారు. "సవాళ్లకు భయపడకండి.. ఇబ్బందుల్లోనే అవకాశాలు దాగి ఉంటాయి" అని మోదీ సూచించారు. ఒక సమస్యను ఎదుర్కొన్నప్పుడు దాని నుంచి నేర్చుకుని మరింత మెరుగైన ఫలితాన్ని సాధించేందుకు ప్రయత్నించాలని అన్నారు.

**ప్రశ్నించండి.. పరిష్కారాలు కనుగొనండి: మోదీ**

యువతలో జిజ్ఞాసను ఎప్పటికీ సజీవంగా ఉంచుకోవాలని ప్రధానమంత్రి సూచించారు. ఆలోచించకుండా అంగీకరిస్తున్న విషయాలను పరిశీలించాలని, ప్రశ్నించాలని అన్నారు. అయితే కేవలం ప్రశ్నలు అడగడంతో ఆగిపోకుండా పరిష్కారాలను కనుగొనే ధైర్యం కూడా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రపంచం అత్యంత వేగంగా మారుతోందని మోదీ అన్నారు. ప్రపంచ వ్యూహాత్మక సమీకరణాలు, శక్తి సమతుల్యతలు మారుతున్నాయని.. ఈ మార్పు వెనుక సాంకేతికత వేగం ప్రధాన కారణమని చెప్పారు. రాబోయే 20--30 ఏళ్లలో ప్రపంచం ఎలా ఉంటుందో ఇప్పుడే కచ్చితంగా అంచనా వేయడం సాధ్యం కాదన్నారు.

**'ఆత్మనిర్భర్ భారత్'పై ఫోకస్...** భారత్ ఆర్థిక, సాంకేతిక, పారిశ్రామిక స్వావలంబన దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ప్రధాని చెప్పారు. అభివృద్ధి చెందిన భారతదేశానికి ఇదే బలమైన పునాది అవుతుందని అన్నారు. సెమీకండక్టర్ రంగాన్ని ఉదాహరణగా ప్రస్తావించిన మోదీ.. ఒకప్పుడు భారత్‌లో చిప్ తయారీ సాధ్యమా? అని అనుమానాలు వ్యక్తమైనప్పటికీ, ఇప్పుడు దేశంలో తొలి సెమీకండక్టర్ యూనిట్‌లో ఉత్పత్తి ప్రారంభమైందని తెలిపారు. చిప్‌ల నుంచి ఓడల వరకు అన్నీ భారత్‌లోనే తయారయ్యే స్థాయికి దేశం చేరుకోవాలని ఆకాంక్షించారు. స్టార్టప్ విప్లవాన్ని బలోపేతం చేయడంలో యువత కీలక పాత్ర పోషించిందని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఐఐటీ ఢిల్లీ సోనిపట్ క్యాంపస్‌లో ఏఐ ఆధారిత అత్యున్నత పనితీరు గల సూపర్ కంప్యూటింగ్ కేంద్రం 'పరం ప్రజ్ఞ'ను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఆధునిక సాంకేతికత, పరిశోధన, కృత్రిమ మేధ రంగాల్లో ఇది విద్యార్థులు, పరిశోధకులకు ఉపయోగపడనుంది.

**ఆరోగ్యంపై కూడా శ్రద్ధ పెట్టండి: ప్రధాని**

విద్య, కెరీర్‌తో పాటు మానసిక, శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని మోదీ విద్యార్థులకు సూచించారు. విజయాన్ని సాధించే క్రమంలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదన్నారు. అలాగే గోబర్ధన్ యోజనను ప్రస్తావిస్తూ.. ఆవు పేడ, వ్యవసాయ వ్యర్థాలు, సేంద్రియ వ్యర్థాల నుంచి కంప్రెస్డ్ బయోగ్యాస్ వంటి స్వచ్ఛమైన పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయడం ద్వారా వ్యర్థాలను సంపదగా మార్చే దిశగా భారత్ ముందుకు సాగుతోందని తెలిపారు. సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా నేల సారాన్ని పెంచడంతో పాటు రైతులకు కొత్త అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. మొత్తంగా.. డిగ్రీతో విద్యార్థుల ప్రయాణం ముగియదని, అసలు పరీక్షలు జీవితంలోనే ప్రారంభమవుతాయని ప్రధాని మోదీ సందేశం ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానం, జిజ్ఞాస, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే భవిష్యత్ భారత నిర్మాణంలో యువత కీలక శక్తిగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

## ఈనెలలోనే అమరావతికి సంబంధించి
# రెండు కీలక ప్రారంభాలు

**(మొదటిపేజి తరువాయి)** చాటారని సీఎం అన్నారు "ఆర్థిక వ్యవహారాలపై విడుదల చేసిన శ్వేతపత్రం ప్రజల్లోకి బాగా వెళ్లింది. ప్రజెంటేషన్‌పై 10 గంటలు అధ్యయనం చేశా. ఆర్థిక పరిస్థితి ప్రజలకు వివరిస్తేనే అర్థం చేసుకుంటారు. నెలాఖరులోగా రెండు ప్రధాన ప్రాజెక్టులు ప్రారంభిస్తాం. వెలిగొండ, ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి అనకాపల్లి వరకూ ఈనెలలోనే సాకారం. ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి వచ్చే ఏడాది విశాఖ వరకూ తీసుకెళ్తాం. ఈ నెలలోనే అమరావతికి సంబంధించి రెండు కీలక ప్రారంభాలు ఉన్నాయి. సీడ్ యాక్సిస్ ప్రారంభంతో పాటు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్స్ అందుబాటులోకి వస్తాయి. వర్షాకాలంలోనూ అమరావతి నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో వర్షాల వల్ల రెండు రోజుల్లో శ్రీశైలం నిండి, ఆ తర్వాత సాగర్‌కూ నీరొచ్చే అవకాశముంది" అని సీఎం తెలిపారు.



## ఆపదలో ఆదుకున్న...
# 'తెలుగుదేశం' కుటుంబం

**(మొదటిపేజి తరువాయి)** విజయ్ భార్య మారెమ్మ మాట్లాడుతూ,తమ కుటుంబం ఆపదలో ఉన్న సమయంలో స్పందించి( ఎల్.ఓ.సీ.) మంజూరు చేయించేందుకు కృషి చేసిన టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి,టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ,యన్.రాఘవేంద్ర రెడ్డితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.విజయ్‌కు నిమ్స్‌లో జరగనున్న శస్త్రచికిత్స విజయవంతం కావాలని,ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో స్వగ్రామానికి తిరిగి రావాలని శ్రీమతి నరవ శశిరేఖ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ తలారి ఆంజనేయులు, డి.మల్లికార్జున కోసిగి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బొగ్గుల తిక్కన్న కార్తికేయ,ఎం.రామన్న జె.హనుమంతు బి.సుధాకర్, బి.సందీప్.బి జైపాల్ డీలర్స్ ఎం. ఆదాము,బి.ఇమ్మానుయేలు,జి.ఆశీర్వాదం, బుడ్డన్న,టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విజయ్ వర్సెస్ స్టాలిన్..
# డీలిమిటేషన్‌పై కొత్త పోరాటం..!!

**(మొదటిపేజి తరువాయి)** ఒక్క మాటలో చెప్పలేం. అసలు డీలిమిటేషన్ అంటే నియోజకవర్గాల పునర్విభజన. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ స్థానాలను పునఃసర్దుబాటు చేస్తే జనాభా నియంత్రణలో ముందున్న దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం ఉందన్నది తమిళనాడు పార్టీల ఆందోళన. కుటుంబ నియంత్రణ, జనాభా నియంత్రణ వంటి అంశాల్లో ముందున్న రాష్ట్రాలకు.. తర్వాత పెరిగిన జనాభా ఆధారంగా రాజకీయ ప్రాతినిధ్యం తగ్గించడం న్యాయం కాదన్న వాదన చాలాకాలంగా ఉంది. అందుకే డీలిమిటేషన్ తమిళనాడులో కేవలం నియోజకవర్గాల లెక్క కాదు.. రాష్ట్ర హక్కుల అంశంగా మారింది.

**స్టాలిన్ దూరం...** ఈ అంశంపై డీఎంకే ఇప్పటికే పోరాటం చేస్తోంది. స్టాలిన్ నేతృత్వంలో గతంలోనే అఖిలపక్ష సమావేశాలు కూడా జరిగాయి. తమిళనాడుకు అన్యాయం జరగకూడదన్న వాదనను డీఎంకే జాతీయ స్థాయిలో కూడా వినిపించింది. అంటే డీలిమిటేషన్ వ్యతిరేక పోరాటం విజయ్‌తో మొదలైంది కాదు. మరి ఇప్పుడు విజయ్ అదే అంశంపై ప్రత్యేకంగా ఎంపీల సమావేశం ఎందుకు పెట్టారు? అన్నదే అసలు రాజకీయ ప్రశ్న.

**రాజకీయ చతురత...** ఇక్కడే విజయ్ రాజకీయ వ్యూహం కనిపిస్తోంది. ఒక సమస్యపై అన్ని పార్టీలను ఒకే టేబుల్ దగ్గరకు తీసుకురావడం ద్వారా తాను కేవలం ఒక పార్టీ అధినేతను కాదని.. తమిళనాడు ప్రయోజనాల కోసం అందరినీ కలుపుకొని వెళ్లగల నాయకుడిననే ఇమేజ్‌ను నిర్మించుకోవాలని చూస్తున్నారా? అన్న చర్చ మొదలైంది. ఎందుకంటే ఎన్నికల్లో ప్రత్యర్థిని ఓడించడం ఒక రాజకీయ విజయం. కానీ ప్రత్యర్థి పార్టీలతో కూడా ఒక రాష్ట్ర ప్రయోజనం కోసం మాట్లాడగల స్థాయిని చూపించడం మరో రకమైన నాయకత్వ పరీక్ష. అయితే ఈ సమావేశానికి స్టాలిన్ రాకపోవడమే ఇప్పుడు విజయ్‌కి అతిపెద్ద రాజకీయ ప్రశ్నగా మారింది. స్టాలిన్ వచ్చి ఉంటే కథ మరోలా ఉండేది. విజయ్ పిలుపునకు స్పందించి స్టాలిన్ కూడా అదే వేదికపై కూర్చుని తమిళనాడు హక్కుల కోసం కలిసి పోరాడతామని ప్రకటించి ఉంటే.. విజయ్ రాజకీయ ఇమేజ్‌కు అది భారీ బూస్ట్ అయ్యేది. తనకంటే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న స్టాలిన్‌ను కూడా ఒక సమస్యపై తన వేదికపైకి తీసుకురాగలిగాడనే ప్రచారం జరిగేది. కానీ స్టాలిన్ రాలేదు. డీఎంకే ఎంపీలు కూడా రాలేదు. ఇది విజయ్‌కు ఒకవైపు ఎదురుదెబ్బే. కానీ రాజకీయంగా మరో అవకాశం కూడా. ఎందుకంటే ఇప్పుడు విజయ్ ప్రజల్లో ఒక ప్రశ్నను బలంగా తీసుకెళ్లవచ్చు. తమిళనాడు కోసం అందరినీ పిలిచాను.. కలిసి మాట్లాడుదామని చెప్పాను. ఎవరు వచ్చారు? ఎవరు రాలేదనేది మీరు చూశారని చెప్పొచ్చు. రాజకీయాల్లో కొన్ని సందర్భాల్లో ప్రత్యర్థి గైర్హాజరు కూడా ప్రచార ఆయుధంగా మారుతుంది. స్టాలిన్ విజయ్ వేదికపైకి వచ్చి ఉంటే.. విజయ్‌కి ఒక రోజు రాజకీయ మైలేజ్ వచ్చేది. రాకపోవడంతో.. విజయ్ దాన్ని ఒక నేరేటివ్‌గా మార్చుకునే అవకాశం వచ్చింది.

**మెజార్టీ లేదు....** అయితే ఇక్కడ మరో లెక్క ఉంది. తమిళనాడుకు చెందిన మొత్తం 57 మంది ఎంపీల్లో 20 మంది మాత్రమే సమావేశానికి రావడం అంటే దాదాపు 35 శాతం మంది మాత్రమే హాజరైనట్టే. మిగిలిన 37 మంది.. అంటే దాదాపు 65 శాతం మంది రాలేదు. కాబట్టి దీనిని అన్ని పార్టీల ఏకాభిప్రాయ సమావేశంగా చెప్పడం సాధ్యం కాదు. కానీ వచ్చిన 20 మంది వివిధ పార్టీలకు చెందినవారు కావడం మాత్రం విజయ్‌కు రాజకీయంగా ఉపయోగపడే అంశం.

**చేయి కలిపింది..** ముఖ్యంగా కాంగ్రెస్ రావడం.. డీఎంకే దూరంగా ఉండటం ఆసక్తికరమైన పరిణామం. డీఎంకేకు కాంగ్రెస్‌తో రాజకీయ సంబంధం ఉన్నప్పటికీ.. విజయ్ ఏర్పాటు చేసిన వేదికకు కాంగ్రెస్ ఎంపీలు రావడం ద్వారా డీలిమిటేషన్‌ను పార్టీ రాజకీయాలకు అతీతమైన అంశంగా చూడాలన్న వాదన బలపడింది. అయితే దీన్ని వెంటనే కాంగ్రెస్–డీఎంకే మధ్య విభేదాలకు సంకేతంగా చూడటం తొందరపాటే అవుతోంది. కానీ విజయ్ మాత్రం ఈ పరిణా మాన్ని తన రాజకీయ ప్రయోజనానికి ఉపయోగించుకునే అవకాశం ఉంది. ఇప్పటివరకు తమిళ రాజకీయాల్లో ప్రధాన పోరు డీఎంకే వర్సెస్ అన్నాడీఎంకే. రెండు పెద్ద రాజకీయ ధృవాల చుట్టూనే ఎన్నికలు తిరిగేవి. ఇప్పుడు విజయ్ రంగంలోకి వచ్చారు. 2026 రాజకీయ సమీకరణాల్లో ఆయన ఎదుగుదలతో పాత లెక్కలకు కొత్త సవాలు ఎదురైంది. అందుకే డీలిమిటేషన్ వంటి రాష్ట్ర హక్కుల అంశం విజయ్‌కు కేవలం ఒక విధానపరమైన అంశం కాదు.. తన నాయకత్వాన్ని ప్రదర్శించుకునే రాజకీయ వేదిక కూడా.

**కీలక పరీక్ష...** అయితే విజయ్ ముందున్న అసలు పరీక్ష ఇక్కడే ఉంది. ఒక సమావేశం పెట్టడం సులువు.. ఆ సమావేశాన్ని ఉద్యమంగా మార్చడం కష్టం. డీలిమిటేషన్‌పై నిజంగా పోరాడాలంటే పార్లమెంట్‌లో ఎంపీలను సమన్వయం చేయాలి. దక్షిణాది రాష్ట్రాలతో కలిసి వెళ్లాలి. కేంద్రంపై ఒత్తిడి పెంచాలి. కేవలం తమిళనాడు ఎన్నికల రాజకీయాలకు పరిమితం కాకుండా జాతీయ స్థాయిలో ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్లాలి. అప్పుడు మాత్రమే విజయ్ "తమిళ హక్కుల కోసం అందరినీ కలిపే నాయకుడు" అనే ఇమేజ్ బలపడుతుంది. లేకపోతే డీఎంకే నుంచి మరో కౌంటర్ రావచ్చు. డీలిమిటేషన్‌పై మేము ఎప్పటి నుంచో పోరాడుతున్నాం. కొత్తగా విజయ్ వచ్చి మీటింగ్ పెట్టడం వల్ల ఇది కొత్త పోరాటం కాదని చెప్పే వీలుంది. అదే విజయ్‌కు పెద్ద సవాలు. ఎందుకంటే డీలిమిటేషన్ అనే అంశంపై స్టాలిన్‌కు రాజకీయ చరిత్ర ఉంది. విజయ్‌కు మాత్రం ఈ అంశంపై రాజకీయంగా కొత్త అధ్యాయం మొదలవుతోంది. అందుకే ఈ సమావేశానికి కేవలం "20 మంది ఎంపీలు వచ్చారు.. 37 మంది రాలేదు" అనే అంకెల తో చూడటం సరిపోదు. అసలు కథ.. ఎవరు వచ్చారు, ఎవ రు రాలేదు.. ఎందుకు రాలేదు.. విజయ్ ఈ వేదికను తర్వాత ఎలా ఉపయోగించబోతున్నారు అన్నదే. స్టాలిన్ రాలేదు కాబట్టి విజయ్ ఓడిపోయారని చెప్పలేం. 20 మంది వచ్చారు కాబట్టి విజయ్ గెలిచారని కూడా చెప్పలేం. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం. డీలిమిటేషన్ పోరాటం పాతదే.. దానిపై విజయ్ వేసిన రాజకీయ అడుగు మాత్రం కొత్తది. స్టాలిన్ దగ్గర ఈ అంశంపై అనుభవం ఉంది. విజయ్ దగ్గర కొత్త రాజకీయ ఉత్సాహం ఉంది. ఒకరి దగ్గర పోరాట చరిత్ర ఉంటే.. మరొకరు దానికి కొత్త రాజకీయ వేదికను నిర్మించాలనుకుంటున్నారు. అందుకే విజయ్ పిలుపు.. స్టాలిన్ దూరం అనేది కేవలం ఒక సమావేశం కథ కాదు. తమిళనాడు హక్కుల పేరుతో మొదలైన ఈ పోరు.. రేపటి తమిళ రాజకీయాల్లో నాయకత్వ పోరుగా మారుతుందా? డీలిమిటేషన్ సీట్లను మారుస్తుందో లేదో వేచి చూడాలి.

# సంపాదకీయం

## ద్రోహులనే కలుస్తారా.. విద్యార్థులను కలవరా...

**: ప్రధానిపై ఉద్ధవ్ విమర్శలు..**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రే తీవ్ర విమర్శలు చేశారు. నిరసనలు చేస్తున్న యువతను కలవడానికి ప్రధానమంత్రికి సమయం ఉండటం లేదని, కానీ తమ పార్టీని వీడి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో చేరిన ఎంపీలను కలవడానికి మాత్రం సమ యం కేటాయిస్తున్నారని ఆరో పించారు. ముంబైలో శని వారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉద్ధవ్ ఠాక్రే ఈ వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో చేరిన తమ పార్టీకి చెందిన ఆరుగురు లోక్‌సభ ఎంపీలను ఇటీవల ప్రధానమంత్రి మోదీ కలవడంపై ఉద్ధవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రధానమంత్రికి యువతను కలిసేందుకు సమయం లేదు. కానీ తిరుగుబాటుదారులను కలవడానికి సమయం ఉంది' అంటూ ఉద్ధవ్ విమర్శించారు షిండే నేతృత్వంలోని శివసేనకు 'అసలైన శివసేన'గా గుర్తింపు ఇచ్చిన ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాలు చేస్తూ తమ వర్గం దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో విచారణలో ఉన్న సమయంలో ఈ భేటీ ఎందుకు జరిగిందని ఉద్ధవ్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టుపై ఒత్తిడి తీసుకురావడానికి చేసిన ప్రయత్నమే ఈ భేటీనా అని ఆయన ప్రశ్నించారు. శివసేనలో చీలిక తర్వాత ఉద్ధవ్ ఠాక్రే, ఏక్‌నాథ్ షిండే వర్గాల మధ్య రాజకీయ పోరు కొనసాగుతోంది. ఇటీవల ఉద్ధవ్ వర్గానికి చెందిన ఆరుగురు లోక్‌సభ ఎంపీలు షిండే నేతృత్వంలోని శివసేనలో చేరడం ఈ వివాదాన్ని మరింత తీవ్రం చేసింది.



## ఐఏఎస్ అధికారి మంజులే బాలాజీ దిగంబర్‌ని
# బదిలీ చేసిన ఏపీ సర్కార్

**ఐఏఎస్ అధికారి మంజులే బాలాజీ దిగంబర్‌ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయనకు స్థానచలనం కల్పించింది. స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (SIRD) అదనపు డైరెక్టర్‌గా పనిచేస్తున్న బాలాజీ దిగంబర్ బదిలీ చేసింది.**

**అమరావతి :** ఐఏఎస్ అధికారి మంజులే బాలాజీ దిగంబర్‌ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయనకు స్థానచలనం కల్పించింది. స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (SIRD) అదనపు డైరెక్టర్‌గా పనిచేస్తున్న బాలాజీ దిగంబర్ బదిలీ చేసింది. తక్షణమే బదిలీ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని ఏపీ సర్కార్ స్పష్టం చేసింది. తదుపరి పోస్టింగ్ కోసం జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ా×=ఐ అదనపు డైరెక్టర్ పోస్టుకు ఇన్‌చార్జి ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు జీఓ ఆర్‌టీ నంబర్ 1540 జారీ చేసింది.

## భారత స్వాతంత్ర్యం పోరాటంలో...
# BJP-RSS పాత్ర శూన్యం: ఖర్గే

**హల్ద్వానీ :** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భారతీయ జనతా పార్టీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర శూన్యమని, వారి నుంచి కాంగ్రెస్ పార్టీ దేశభక్తి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. బీజేపీ లేదా ఆర్ఎస్ఎస్ నాయకులెవరూ దేశ స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లలేదని ఖర్గే విమర్శించారు. ఒకవేళ ఎవరైనా జైలుకు వెళ్లి ఉంటే, వారు గతంలో కాంగ్రెస్‌లో ఉండి ఆ తర్వాత మారినవారే తప్ప అసలైన బీజేపీ/ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్నవారు కారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడమే కాకుండా, ప్రజాస్వామ్యాన్ని రక్షించిందని, కాంగ్రెస్ నాయకులే నిజమైన దేశభక్తులని ఆయన స్పష్టం చేశారు. బెదిరింపులకు కాంగ్రెస్ పార్టీ భయపడదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ కోసం కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని కొనియాడారు. బీజేపీ నాయకుల్లా కాకుండా, రాహుల్ గాంధీ స్వయంగా ప్రజల్లోకి వెళ్తూ యువకులు, రైతులు, విద్యార్థులు, పేదల సమస్యలను అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. ఆగస్టు 8న మహాత్మా గాంధీ ప్రారంభించిన 'క్విట్ ఇండియా'(1942) ఉద్యమాన్ని ఖర్గే ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. 'డూ ఆర్ డై' నినాదంతో దేశ ప్రజలంతా ఏకమై బ్రిటిష్ పాలనను పారద్రోలారని అన్నారు. దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్ సైనికుల త్యాగాలను ఆయన ప్రశంసించారు. కుమావూన్, గర్వాల్ రెజిమెంట్ల ప్రాముఖ్యాన్ని, తొలి పరమ్ వీర్ చక్ర గ్రహీతను స్మరించుకుంటూ, ఉత్తరాఖండ్ ప్రజలు దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో ఇవాళ జరిగిన ఈ బహిరంగ సభ ద్వారా కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల బరిలో తమ స్వాతంత్ర్య పోరాట చరిత్రను, రాజ్యాంగ పరిరక్షణను ప్రధాన అస్త్రాలుగా మలచుకుని ముందుకు సాగుతోంది.



## డీఎస్సీపై అసెంబ్లీలో మాట్లాడే ధైర్యం ఉందా జగన్?: ప్రత్తిపాటి

**అమరావతి:** రాష్ట్ర యువత అద్భుతాలు సృష్టించడం వైకాపా అధినేత జగన్‌కు ఇష్టం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మండిపడ్డారు. ఉద్యోగం, ఉపాధి లేకుండా వారంతా ఇంట్లో ఉండిపోవాలన్నదే జగన్ దురాలోచన అని దుయ్యబట్టారు. రాష్ట్ర యువతకు చంద్రబాబు, లోకేశ్ మంచి భవిష్యత్తు ఇస్తున్నారని ప్రశంసించారు. జగన్ మాత్రం తన నేర రాజకీయాలకు యువతను బలిచేస్తున్నారని ఆక్షేపించారు. "చంద్రబాబు.. యువతకు ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీ అందిస్తున్నారు. జగన్ మాత్రం గొడ్డళ్లు, కత్తులు ఇచ్చి రప్పా రప్పా అనిపిస్తున్నారు. డీఎస్సీపై నిరాధార ఆరోపణలు తప్ప ఎక్కడా ఆధారాల్లేవు. కోర్టులు చీవాట్లు పెట్టినా నిరసన దీక్షల పేరుతో డ్రామాలా? న్యాయపోరాటానికి ఆధారాలు లేక వీధి పోరాటాలకు దిగారు. డీఎస్సీపై అసెంబ్లీలో మాట్లాడే ధైర్యం జగన్‌కు ఉందా?" అని ప్రత్తిపాటి ప్రశ్నించారు.



# రోడ్డు భద్రతే లక్ష్యం..

### నిబంధనలు పాటించాల్సిందే...

### వాహనదారులకు పెనుకొండ సీఐ రాఘవన్ సూచనలు

**సోమందేపల్లి :** వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పెనుకొండ సీఐ రాఘవన్ సూచించారు. శనివారం సాయంత్రం శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లిలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద జాతీయ రహదారిపై పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు.



ఈ సందర్భంగా పలు వాహనాలను తనిఖీ చేసిన సీఐ రాఘవన్ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్టు పెట్టుకోవాలని సూచించారు. వాహనాలను నెమ్మదిగా, అప్రమత్తంగా నడపాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ర్యాష్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు వాహనం నడిపే ముందు తమ కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా ప్రయాణించాలని సీఐ రాఘవన్ సూచించారు. రహదారిపై నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడంతో పాటు విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. వాహనాల తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### కృత్రిమ మేధతో పరిశ్రమల సమస్యలకు

# ఆచరణాత్మక పరిష్కారాలు

### అనంతపురంలో పరిశ్రమలు-స్టార్టప్‌ల సమ్మేళనం

**అనంతపురం :** పరిశ్రమలు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలకు కృత్రిమ మేధ ఆధారంగా ఆచరణాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అనంతపురంలో




పరిశ్రమలు, నూతన ఆవిష్కరణలు, అంకుర సంస్థల సమ్మేళనం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రతన్ టాటా నూతన ఆవిష్కరణల కేంద్రం అనంతపురం కేంద్రం, బెంగళూరులోని రేవా విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో, కొటక్ మహీంద్రా బ్యాంకు సహకారంతో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రతన్ టాటా నూతన ఆవిష్కరణల కేంద్రం అనంతపురం కేంద్రం ముఖ్య కార్యనిర్వహణ అధికారి డా. ఆర్. హఫీజ్ భాష, జిల్లా వాణిజ్య మరియు పరిశ్రమల మండలి అనంతపురం శాఖ అధ్యక్షుడు శేషాంజనేయులు, ఏపీఐఐసీ మేనేజర్ రవితేజ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. హఫీజ్ భాష మాట్లాడుతూ పరిశ్రమలు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను నేరుగా అంకుర సంస్థలు, పరిశోధకులు, ఆవిష్కర్తలతో అనుసంధానించి, అవసరమైన సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయడమే సమ్మేళనం ప్రధాన ఉద్దేశమన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతికతను అభివృద్ధి చేసి, దానిని వాణిజ్యపరంగా వినియోగంలోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.

**గుర్తింపు.. ఆవిష్కరణ.. అమలు...** పరిశ్రమల సమస్యలను గుర్తించడం, వాటికి వినూత్న పరిష్కారాలను రూపొందించడం, ఆ పరిష్కారాలను పరిశ్రమల్లో అమలు చేయడం అనే మూడు దశల్లో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లనున్నట్లు డా. హఫీజ్ భాష వివరించారు. దీని ద్వారా జిల్లాలోని చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందన్నారు.

**యువత ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలి...** రేవా విశ్వవిద్యాలయం ప్రతినిధులు డా. టీనూ ఉబాలే, మాలతి రామకృష్ణ మాట్లాడుతూ కళాశాలల నుంచి బయటకు వచ్చే విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉద్యోగాలను కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. యువతలోని వినూత్న ఆలోచనలకు కార్యరూపం కల్పించేందుకు విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, నూతన ఆవిష్కరణల కేంద్రం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రతన్ టాటా నూతన ఆవిష్కరణల కేంద్రం ఇంక్యుబేషన్ విభాగం అధిపతి డా. సల్మాన్ అష్రఫ్ మాట్లాడుతూ ఆలోచనలను అంకుర సంస్థలుగా మార్చేందుకు మార్గదర్శకత్వం, సాంకేతిక సహకారం, అవసరమైన సదుపాయాలను కేంద్రం ద్వారా వినియోగించుకోవాలని కోరారు.

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి...** జిల్లా వాణిజ్య మరియు పరిశ్రమల మండలి అధ్యక్షుడు శేషాంజనేయులు మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, అంకుర సంస్థలు, ఆవిష్కర్తలను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు, రాయితీలు, ఆర్థిక సహాయాలను అందిస్తున్నాయని తెలిపారు. అర్హత కలిగిన పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ వ్యాపారాలను విస్తరించుకోవాలని సూచించారు. ఏపీఐఐసీ మేనేజర్ రవితేజ మాట్లాడుతూ పరిశ్రమలకు మౌలిక సదుపాయాలకు సంబంధించి అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**పరిశ్రమలకు ఆర్థిక సహకారం...** కొటక్ మహీంద్రా బ్యాంకు బెంగళూరు మేనేజర్ మిథున్ రూప్, అనంతపురం మేనేజర్ ఆది నారాయణ మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, అంకుర సంస్థల అవసరాలకు అనుగుణంగా వివిధ రకాల రుణ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పారిశ్రామికవేత్తలు ఆర్థిక వనరులను సద్వినియోగం చేసుకుని వ్యాపార విస్తరణ, సాంకేతిక అభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించారు.

**కృత్రిమ మేధతో ఉత్పాదకత పెంపు...** పరిశ్రమల్లో కృత్రిమ మేధను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంతో పాటు వనరుల వినియోగాన్ని మెరుగుపరచవచ్చని రేవా విశ్వవిద్యాలయం ప్రతినిధులు తెలిపారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, నాణ్యతను మెరుగుపరచడం, ఉత్పాదకతను పెంచడం, నిర్ణయ ప్రక్రియలను వేగవంతం చేయడంలో కృత్రిమ మేధ కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ సమ్మేళనం ద్వారా జిల్లాలోని పరిశ్రమలు, అంకుర సంస్థలు, పరిశోధకులు, ఆవిష్కర్తలకు సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, మార్గదర్శకత్వం, సాంకేతిక సహకారం, వాణిజ్యీకరణకు అవసరమైన అవకాశాలు లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు. పరిశ్రమలు తమ సమస్యలను గుర్తించి, వాటికి తగిన సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేసి వాణిజ్యపరంగా అమలు చేసే దిశగా ఈ కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా నిలుస్తుందన్నారు. జిల్లాలో పరిశ్రమలు, అంకుర సంస్థలు, విద్యాసంస్థలు, పరిశోధకులు, ఆర్థిక సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడమే కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు వంద మంది చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

### రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి...

# జైల్‌భరోను జయప్రదం చేయాలి

**పుట్టపర్తి :** రైతులకు మద్దతు ధర చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకు 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న నిర్వహించనున్న జైల్‌భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ, ఏపీ రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ శనివారం స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లా నుంచి కాలేజీ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, ఇందిరాగాంధీ సర్కిల్ మీదుగా టవర్‌క్లాక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ పాత పద్ధతిలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగిం చాలని, జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని, ఇళ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ నెల 10న నిర్వహించే జైల్‌భరో కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, కార్మికులు, రైతులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్. నరసింహులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివన్న, నాయకులు జగన్మోహన్, బాబ్జాన్, ముస్తాక్, సుధాకర్‌రెడ్డి, శ్రీరాములు, బాలకృష్ణ, జనార్దన్, ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్, హర్ష, అంజి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



### ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌ను సందర్శించిన

# జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**ధర్మవరం :** ధర్మవరం టౌన్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కౌన్సెలింగ్ కోసం హాజరవుతున్న ఫిర్యాదుదారులకు అందుతున్న సేవలు, కుటుంబ వివాదాల పరిష్కారానికి అనుసరి స్తున్న విధానం, కేసుల పురోగతిపై కౌన్సెలింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.




వివిధ రకాల ఫిర్యాదుల స్వభావం, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, ఎదురవుతున్న సమస్యలను సమీక్షించారు. కుటుంబ వివాదాల పరిష్కారంలో కౌన్సెలింగ్ సిబ్బంది సానుభూతితో, నిష్పాక్షికంగా వ్యవహరిస్తూ ఇరు పక్షాల అభిప్రాయాలను సమగ్రంగా తెలుసుకుని, సమస్యలకు సామరస్యపూర్వక పరిష్కారం లభించేలా కృషి చేయాలని ఎస్పీ సూచించారు. కౌన్సెలింగ్ కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ అందిస్తున్న సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించే విధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. అనంతరం ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌లోని రికార్డులు, కేసుల పురోగతి, నిర్వహణ తీరును పరిశీలించారు. కౌన్సెలింగ్‌కు హాజరైన ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి, కేంద్రం ద్వారా వారి కుటుంబ సమస్యలకు అందుతున్న పరిష్కారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సూచనలు చేశారు. కుటుంబ సమస్యలు పోలీస్ స్టేషన్ స్థాయిలోనే స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కారమయ్యేలా కౌన్సెలింగ్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జగన్నాథరావు, సీఐ రెడ్డప్ప, ఫ్యామిలీ కౌన్సెలింగ్ సభ్యులు చలపతి, బాలసుందరి, గంగాభవాని, రాఘవ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి

### మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి: బోయ గిరిజమ్మ

**అనంతపురం :** విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు 2025 డీఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలు, అవకతవకలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ డిమాండ్ చేశారు. విద్యాశాఖ నిర్వహణలో విఫలమైన మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆమె కోరారు. అనంతపురం మునిసిపల్ కార్యాలయం ఎదుట వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన మూడో రోజు రిలే నిరాహార దీక్షలో బోయ గిరిజమ్మ పాల్గొని సంఘీభావం తెలిపారు. విద్యార్థి, యువజన విభాగాలు చేపట్టిన నిరసనకు ఆమె సంపూర్ణ మద్దతు ప్రకటిం చారు. ఈ సందర్భంగా బోయ గిరిజమ్మ మాట్లాడుతూ డీఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలపై నిష్పక్షపాతంగా సీబీఐ విచారణ జరిపించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత తమ భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకుని డీఎస్సీకి సిద్ధమయ్యారని, వారి కష్టాన్ని, ఆశలను ప్రభుత్వం విస్మరించడం బాధాకరమన్నారు. అర్హత కలిగిన నిరుద్యోగులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖను సమర్థవంతంగా నిర్వహించడంలో మంత్రి నారా లోకేష్ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తూ, ఈ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

### ఎల్‌నినో ప్రభావంపై రైతులకు...

# శాస్త్రీయ సాగుపై అవగాహన

**కదిరి :** ఎల్‌నినో ప్రభావంతో ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. కదిరి మండలం పట్నం రైతు సేవా కేంద్రంలో రైతులకు ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల్లో పంటల నిర్వహణ, శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.





కదిరి వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ బి.వి. భాస్కర్‌రెడ్డి, ఎం. శ్రీనివాసచారి, డి. అనిత, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ డాక్టర్ సంపత్‌కుమార్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సనావుల్లా, మండల వ్యవసాయ అధికారి బి. శ్రీహరినాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు రైతులకు వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన పద్ధతులు, తక్కువ నీటితో పంటల సాగు, కరువును తట్టుకునే పంట రకాల ఎంపికపై వివరించారు. అనంతరం రైతుల పొలాలను సందర్శించి మొక్కజొన్న, వేరుశనగ పంటలను పరిశీలించారు. పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తెగుళ్లు, పురుగుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు అందించారు. మొక్కజొన్నలో జింక్ లోపం కనిపిస్తే ఎకరాకు 500 గ్రాముల చిలేటెడ్ జింక్‌ను పిచికారీ చేసుకోవాలని సూచించారు. వర్షాభావ పరిస్థితుల్లో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున వాటి నివారణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పట్నం ప్రాంతంలో ముందస్తు సాగు పద్ధతిలో సాగు చేసిన రైతుల పొలాలను శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గిన సందర్భంలో తక్కువ కాలంలో పండే, కరువును తట్టుకునే పంట రకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. కొర్రలో గరుడ రకం సుమారు 60 రోజుల్లో కోతకు వస్తుందని, కరువును కూడా తట్టుకోగలదని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు నెలకొంటే వేరుశనగకు ప్రత్యామ్నాయంగా సజ్జలు, కొర్రలు, ఉలవలు, పెసర వంటి పంటలను సాగు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం వేరుశనగ పంటపై కరువు ప్రభావాన్ని తగ్గించేందుకు ఒక శాతం పొటాషియం నైట్రేట్ లేదా 19-19-19 నీటిలో కరిగే ఎరువును లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున కలిపి ఆకులపై పిచికారీ చేయాలని శాస్త్రవేత్తలు వివరించారు. రైతులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ముందస్తు ప్రణాళికతో పంటల సాగు చేపట్టాలని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్నం రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఆతియా రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధులు నళిని, వర్షిత, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, పట్నం ప్రాంత రైతులు పాల్గొన్నారు.

### ఆటోలకు క్యూ ఆర్ కోడ్ స్టిక్కర్లు..

# ప్రయాణికుల భద్రతే లక్ష్యం: ఎస్పీ సతీష్‌కుమార్

**ధర్మవరం :** ప్రయాణికుల భద్రతను మరింత పెంపొందించడంతో పాటు ఆటో డ్రైవర్లపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచే లక్ష్యంతో క్యూ ఆర్ కోడ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్, ఐపీఎస్ తెలిపారు. ధర్మవరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ధర్మవరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆటో డ్రైవర్లకు క్యూ ఆర్ కోడ్ స్టిక్కర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ఆటో డ్రైవర్లకు స్టిక్కర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ.. ముఖ్యంగా రాత్రి వేళల్లో మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఇతర ప్రయాణికులు ఆటోల్లో ప్రయాణించే సమయంలో భద్రతపై ఉన్న ఆందోళనలను తగ్గించేందుకు క్యూ ఆర్ కోడ్ విధానం ఉపయోగపడుతుందన్నారు. ఆటోపై ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఆటో యజమాని, డ్రైవర్‌కు సంబంధించిన ధృవీకరించబడిన వివరాలను ప్రయాణికులు తెలుసుకోవచ్చన్నారు. ప్రయాణ సమయంలో ఆటో వివరాలతో పాటు తమ లొకేషన్‌ను కుటుంబ సభ్యులతో షేర్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రయాణికుల్లో విశ్వాసాన్ని పెంచడం ద్వారా ఆటో డ్రైవర్లకు మరిన్ని ప్రయాణాలు, మెరుగైన ఆదాయం లభించేలా ఈ విధానం దోహదపడుతుందని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి ఆటో డ్రైవర్‌కు క్యూ ఆర్ కోడ్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తామని వెల్లడించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల సంక్షేమం, భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ధర్మవరంలోని ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వాహన మిత్ర పథకం ద్వారా రాష్ట్రంలో సుమారు మూడు లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఎస్పీ జగన్నాథరావు, ఆర్డీఓ రాంభూపాల్‌రెడ్డి, సీఐలు రెడ్డప్ప, జయనాయక్, లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్సైలు, ఆటో డ్రైవర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.








పల్లె సాక్షి



# వ్యసన రహిత యువతతోనే వికసిత్ భారత్ నిర్మాణం

## : మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం :** వ్యసనాలకు, మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉంటూ









ఆరోగ్యకర మైన, బాధ్యతాయుతమైన జీవితాన్ని గడిపినప్పుడే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన "10 Crore Addiction-Free Pledge Mega Campaign–నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి తమ కలలను సాకారం చేసుకోవాలని మంత్రి పిలుపు నిచ్చారు. "సిగరెట్ కాదు.. శిక్షణ, మద్యపానం కాదు.. మంచి భవిష్యత్తు, బీరు కాదు.. బ్రైట్ ఫ్యూచర్, గుట్కా కాదు.. మంచి గుర్తింపు, డ్రగ్స్ కాదు.. డ్రీమ్స్, నిషా కాదు.. నైపుణ్యం, వ్యసనం కాదు.. విజయం" అనే సందేశాన్ని ప్రతి విద్యార్థి జీవిత లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. మద్యం, బీడి, సిగరెట్, గుట్కా, గంజాయి, డ్రగ్స్‌తో పాటు ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ వ్యసనం కూడా పిల్లలు, యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. వ్యసనాల వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు చదువు, ఉద్యోగం, కుటుంబ, సామాజిక జీవితం దెబ్బతింటాయని తెలిపారు. పిల్లల ప్రవర్తనలో మార్పులు, చదువుపై ఆసక్తి తగ్గడం వంటి అంశాలను తల్లిదండ్రులు గమనించి అవసరమైన సమయంలో కౌన్సెలింగ్, వైద్య సహాయం అందించాలని సూచించారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మించాలన్న లక్ష్యాన్ని సాధించాల్సిన బాధ్యత నేటి విద్యార్థులు, యువతపై ఉందన్నారు. యువత శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే దేశ యువశక్తిని సమర్థవంతంగా వినియోగించుకోగలమని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక, ఇతర సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను గుర్తించి ఆయా రంగాల్లో ముందుకు సాగాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణ ప్రభుత్వం ఒక్కటే చేయగలిగే పని కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, వైద్యులు, పోలీసులు, ప్రజలు సమిష్టిగా పనిచేయాలని మంత్రి కోరారు. వ్యసనాలకు గురైన వారిని కేవలం నేరస్తులుగా చూడకుండా కౌన్సెలింగ్, వైద్య చికిత్స, పునరావాసం ద్వారా తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం దశాబ్దాలుగా వ్యక్తి, కుటుంబ, సమాజ నిర్మాణానికి చేస్తున్న సేవలను మంత్రి అభినందించారు. నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన ప్రతిజ్ఞను కేవలం కార్యక్రమానికే పరిమితం చేయకుండా జీవితాంతం ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. నషా ముక్త్ యువతే వికసిత్ భారత్‌కు బలమైన పునాది అని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి, డీఎస్పీ బీవీ జగన్నాథ్ రాజు, నిర్వాహకులు సోదరి రాధా, సోదరి శారద, సోదరి కల్పన, గోపి సోదరుడు, బ్రహ్మకుమారి సోదర సోదరీమణులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు

# వెంటనే పరిష్కరించాలి

### పెండింగ్ డీఏలు విడుదల చేసి.. నూతన పీఆర్సీ ఏర్పాటు చేయాలి: ఏపీజీఈఏ

**అనంతపురం :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) అనంతపురం జిల్లా శాఖ ప్రభుత్వాన్ని కోరింది. శనివారం అనంతపురం జడ్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఏపీజీఈఏ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావే శానికి జిల్లాలోని వివిధ తాలూకా సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బి.గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి రాము నాయక్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గతంలో మంత్రుల కమిటీతో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు చర్చించి పలు ప్రతిపాదనలు అందించినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు ప్రకటించకపోవడం విచారకరమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నూతన వేతన సవరణ సంఘం (పీఆర్సీ) ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఐఆర్ ప్రకటించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగుల ఆరోగ్య కార్డుల ద్వారా నగదు రహిత వైద్య చికిత్స అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సమావేశంలో తీర్మానించారు. జిల్లా వ్యాప్తంగా ఏపీజీఈఏను మరింత బలోపేతం చేసేందుకు ప్రణాళిక రూపొందించామని, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి సంఘంలో సభ్యత్వం పొందేలా కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు సాంబశివమ్మ, నగర శాఖ అధ్యక్షుడు రఫీ, వైస్ ప్రెసిడెంట్ ఫక్రుద్దీన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత, సింగనమల తాలూకా అధ్యక్షుడు శ్రీరాములు, కళ్యాణదుర్గం నాగరాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజు, ఈశ్వరయ్య, తిమ్మరాజు, సుధాకర్, కలీం మౌలా, నాగార్జున, శ్రీనివాసులు, నాగేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల పదోన్నతులు పొందిన జిల్లా అధ్యక్షుడు బి.గోపికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాము నాయక్‌లను కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు.



## సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి...

# చేరుతున్నాయా?

### డోర్ టు డోర్‌లో టీడీపీ నాయకుల ఆరా

**అమ్మడుగూరు :** మండల పరిధిలోని అమ్మడుగూరు గ్రామ పంచాయతీలోని 224, 225 బూత్‌ల పరిధిలో శనివారం టీడీపీ నాయకులు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించి, గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వం మంజూరు చేస్తున్న సబ్సిడీ రుణాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందుతున్నాయా లేదా అనే విషయాలను నాయకులు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పథకాలు అందని వారు, ఇతర సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ నంజప్ప, టీడీపీ ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, సర్వేయర్ సురేంద్ర, రఘువీరారెడ్డి, రామకృష్ణ, పి.సుధాకర్‌రెడ్డి, రాజారెడ్డి, నాగేంద్రరెడ్డి, విశ్వనాథరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజులు, అంజి, వల్లిపి కిష్టప్ప, ఇడగుట్ట రామప్ప, వార్త రమణ, నారాయణ స్టూడియో మూర్తి, బి.మూర్తి, మారుతి డైమండ్ అంజి తదితరులు, అమ్మడుగూరు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



### సోలార్ భూసేకరణలో రైతులకు అన్యాయం జరగకుండా అండగా ఉంటాం: విష్ణువర్ధన్‌రెడ్డి

**కదిరి :** నంబులపూలకుంట మండలంలో ప్రతిపాదిత సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం చేపట్టనున్న భూసేకరణ విషయంలో రైతులకు అన్యాయం జరగకుండా అండగా నిలుస్తామని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు యస్. విష్ణువర్ధన్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 200 మంది రైతులు కదిరిలో ఆయనను కలిసి తమ సమస్యలను వివరించారు. సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం ప్రతిపాదించిన 16 వేల ఎకరాల భూసేకరణతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు, తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలు, న్యాయపరమైన అంశాలను రైతులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మర్రికొమ్మదిన్నె గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులు తమ సమస్యలను వివరించారు. రైతుల సమస్యలను సానుకూలంగా విన్న విష్ణువర్ధన్‌రెడ్డి, వారి ఇబ్బందులను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా, వారి సమస్యలకు న్యాయబద్ధమైన పరిష్కారం లభించేలా తన వంతు కృషి చేస్తానన్నారు. సౌర విద్యుత్ ప్రాజెక్టు విషయంలో రైతుల అభ్యంతరాలు, ఆందోళనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి తరఫున ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

## ఆటో ప్రయాణికుల భద్రతకు...

# డిజిటల్ రక్షణ కవచం: మంత్రి సత్యకుమార్







**ధర్మవరం :** ఆటో ప్రయాణికుల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు క్యూఆర్ కోడ్ ఆధారిత డిజిటల్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ధర్మవరంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటో రిక్షాల డిజిటల్ రిజిస్ట్రేషన్, క్యూఆర్ కోడ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా డ్రైవర్, యజమాని వివరాలు, అత్యవసర సమయంలో 112 సేవలు, సమీప పోలీస్‌స్టేషన్ సమాచారం పొందడంతో పాటు ఫిర్యాదు, ట్రాక్ లొకేషన్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ విధానం ఆటో డ్రైవర్లపై అపనమ్మకంతో కాదని, ఒకరిద్దరి తప్పిదాల వల్ల మూడు లక్షల మంది డ్రైవర్లకు చెడ్డపేరు రాకుండా, ప్రయాణికుల భద్రతతో పాటు ఆటో డ్రైవర్ల వృత్తికి గౌరవం పెంచడమే లక్ష్యమన్నారు. ఆటో డ్రైవర్లు ఈ-శ్రమ్‌లో నమో దు చేసుకుని కేంద్ర ప్రభుత్వ బీమా, సంక్షేమ పథకాల ప్రయో జనాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, డీఎస్పీ బీవీ జగన్నాథరాజు, ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, సీఐలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## సంస్కృతి స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో...

# రెండు రోజుల 'రిసెర్చ్ కమ్యూనికేషన్ మాస్టర్‌క్లాస్'

**పుట్టపర్తి :** : సంస్కృతి స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో బీబీఏ, ఎంబీఏ విద్యార్థుల్లో పరిశోధనా నైపుణ్యాలు, అకాడమిక్ రచనా సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో రెండు రోజుల పాటు 'రిసెర్చ్ కమ్యూనికేషన్ మాస్టర్‌క్లాస్'ను విజయవంతంగా నిర్వహించారు. చెన్నైలోని శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎ. పూమగల్ రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని విద్యార్థులకు పరిశోధనకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో రీసెర్చ్ మెథడాలజీ, అకాడమిక్ రైటింగ్, స్కాలర్లీ కమ్యూనికేషన్, పరిశోధనా పత్రాల ప్రచురణ వ్యూహాలు తదితర అంశాలను సవివరంగా వివరించారు. పరిశోధనా సమస్యలను గుర్తించడం, శాస్త్రీయ పద్ధతిలో పరిశోధనా పత్రాలను రూపొందించడం, ప్లేజరిజాన్ని నివారించడం, సరైన జర్నల్స్‌ను ఎంపిక చేసుకోవడం, పరిశోధన ఫలితాలను స్పష్టంగా, ప్రభావవంతంగా ప్రదర్శించడం వంటి అంశాలపై విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ అందించారు. మాస్టర్‌క్లాస్ ద్వారా విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, అకాడమిక్ రచనా నైపుణ్యాలు, పరిశోధన పత్రాల ప్రచురణ ప్రక్రియపై విలువైన అవగాహన పెంపొందిందని నిర్వాహకులు తెలిపారు. ఉన్నత విద్య, పరిశ్రమ అవసరాలు, భవిష్యత్ పరిశోధనా అవకాశాలకు అవసరమైన సామర్థ్యాలను పెంపొందించుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడిందన్నారు. సంస్థలో పరిశోధనా సంస్కృతిని బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల్లో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని సంస్కృతి స్కూల్ ఆఫ్ బిజినెస్ యాజమాన్యం పేర్కొంది. భవిష్యత్తులోనూ ఇటువంటి నాణ్యమైన శిక్షణా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపింది.





## మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్న

# కూటమి ప్రభుత్వం: వైఎస్సార్సీపీ

**కదిరి :** మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం తక్షణమే తన వైఖరిని మార్చుకోవాలని, డీఎస్సీ అంశానికి పూర్తిగా బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కదిరిలో మూడో రోజుకు చేరుకున్నాయి. వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పిలుపు మేరకు, కదిరి నియోజకవర్గ సమన్వయ కర్త బీఎస్ మక్బూల్ ఆదేశాలతో కొనసాగుతున్న దీక్షకు హిందూపురం పార్లమెంట్ పరిశీల కుడు రెడ్డెప్ప రమేష్‌రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ యాక్టివిటీ సెక్రటరీ వజ్ర భాస్కర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, రాష్ట్ర పట్టణ అధ్యక్షుడు బాబ్జాన్, రూరల్ మండల కన్వీనర్ మణికంఠ, ఎంపీపీ అమర్నాథ్‌రెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కృష్ణానాయక్, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి జైనుల్లా, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గంగాధర్, జిల్లా మహిళా కార్యదర్శి లక్ష్మిదేవి, మాజీ కౌన్సిలర్ మొరపూరి రామ్‌ప్రసాద్, షాను భాయ్ తదితరులు సంఘీభావం తెలిపారు. మూడో రోజు రిలే నిరాహార దీక్షలో వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లింగాల లోకేశ్వరరెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వల్లమ్ రాజేంద్ర, పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షుడు సాయి నిఖిల్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రమేష్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షుడు ఎన్.బాబా, మైనారిటీ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ఖాన్ మహబూబ్, పట్టణ విభాగం సాధాకత్ అలీ, వాణిజ్య విభాగం అధ్యక్షుడు పీఎండీ షకీల్, ఎస్టీ విభాగం బాబు, పబ్లిసిటీ విభాగం హసీనా షాజాదే, బూత్ వింగ్ అధ్యక్షుడు ఎహెసాన్‌తో పాటు వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు, మున్సిపల్ వార్డు నాయకులు పాల్గొన్నారు. 30వ వార్డు అబు, 17వ వార్డు ఇర్ఫాన్ ఖాన్, 24వ వార్డు జాబివుల్లా, 23వ వార్డు జాబివుల్లా, ఉమ్మర్, 12వ వార్డు మైను, అయూబ్, 14వ వార్డు మొఘల్ ఇర్ఫాన్, 16వ వార్డు సంజయ్ బాబు తదితరులు దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు.







## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో..

# ఏహెచ్‌టీయూ అవగాహన కార్యక్రమం

**పుట్టపర్తి :** జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాగరాజుపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం ఏహెచ్‌టీయూ (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) ఆధ్వ ర్యంలో విద్యార్థిను లకు అవగాహన కా ర్య క్రమం నిర్వహిం చారు. ఏహెచ్‌టీయూ సీఐ బొజ్జప్ప తన సిబ్బందితో కలిసి 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులకు మహి ళలు, బాలికల రక్షణకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం (పోక్సో), సైబర్ నేరాలు, వెట్టిచాకిరీ, మానవ అక్రమ రవాణా తదితర అంశాలపై వివరించారు. ఆపద సమయంలో బాలికలు, మహిళలు ఎవరిని సంప్రదించాలి, పోలీసుల సహాయం ఎలా పొందాలి అనే విషయాలను తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో 100, 112, 101, 181, 1098, 1073, 108, 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని విద్యార్థినులకు సూచించారు. ఏదైనా ఇబ్బంది ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. బాలికలు తమ హక్కులు, రక్షణ చర్యలు, అత్యవసర సేవలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సీఐ బొజ్జప్ప సూచించారు.



## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం...

# చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా శివయ్య

**పీలేరు పల్లె సాక్షి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.






శనివారం జిల్లా కేంద్రమైన చిత్తూరులోని హరికృష్ణ ఫంక్షన్ హాల్ నందు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ వ్యవహరించారు. అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా కడప జిల్లా అధ్యక్షులు రఘురాం నాయుడు వ్యవహరించగా ఈ ఎన్నికలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. చిత్తూరు జిల్లా కార్యవర్గం కాలం ముగియడంతో నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అయితే 21 పోస్టులకు ఒక్కొక్క నామినేషన్ రావడంతో కార్యవర్గ ఎన్నిక సులభతరమైనదని ఎన్నికల అధికారి పేర్కొన్నారు. నూతన జిల్లా అధ్యక్షులుగా వి. శివయ్య, కార్యదర్శిగా నరేష్ బాబు, అసోసియేట్ అధ్యక్షులుగా దేవకుమార్, ఉపాధ్యక్షులుగా కృష్ణమూర్తి, గౌరీ శంకర్, గిరిధర్ రెడ్డి, వివేక్, కుమార్ స్వామి యాదవ్, వరలక్ష్మి దేవి, వేణుగోపాలరావు, ధరణి కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మోహన్, జాయింట్ కార్యదర్శిగా దుర్గాప్రసాద్, బాలు విజయ్ కుమార్, కిషోర్, ఉమా, రుక్మాంధ, భాను ప్రసాద్, ప్రమీల, అనిత, వెంకట చలపతి లను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శివయ్య మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్నది ఒక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అని అన్నారు. పి ఆర్ సి డిఏ బకాయిలు , సత్వరం ప్రభుత్వం చెల్లించేలా ఒత్తిడి తీసుకొస్తామని ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన పరిష్కారానికి తాము ముందు ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు సంఘ సభ్యులు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## ప్రేమ మాటల్లో కాదు... కనికరంతో నడిచే

# అడుగుల్లో కనిపిస్తుంది

**పీలేరు పల్లె సాక్షి :** మనిషి జీవితంలో ప్రేమకు ఎంతో గొప్ప స్థానం ఉంది. అయితే నిజమైన ప్రేమ కేవలం మాటల్లో కనిపించేది కాదు. ఎదుటివారి బాధను మన బాధగా



భావించి, వారి కన్నీటిని తుడిచే మనసులో, అవసరం లో ఉన్నవారికి అండగా నిలిచే చేతుల్లో ప్రేమకు అసలైన అర్థం కనిపిస్తుంది. కనికరం, క్షమ, సేవ, త్యాగం కలిసినప్పుడే ప్రేమ సంపూర్ణమవుతుంది. ప్రతి మనిషి తన జీవితంలో ఎన్నో సమస్యలను, కష్టాలను ఎదుర్కొంటూ ముందుకు సాగుతుంటాడు. బయటకు కనిపించే చిరునవ్వు వెనుక కూడా ఎన్నో కన్నీటి కథలు దాగి ఉండవచ్చు. అందుకే మనం ఎదుటివారిని తీర్పు చెప్పే ముందు వారి పరిస్థితిని అర్థం చేసుకోవాలి. ఒక చిన్న ఓదార్పు మాట, ఒక సహాయకరమైన చేయి, ఒక ఆప్యాయమైన పలకరింపు కూడా ఒక మనిషి జీవితంలో గొప్ప మార్పును తీసుకురాగలదు. క్రీస్తు చూపించిన మార్గం కూడా ఇదే. ప్రేమను మాటలతో చెప్పడం మాత్రమే కాదు, ఆ ప్రేమను ఆచరణలో చూపించడం ఆయన బోధ. ఆకలితో ఉన్నవారికి ఆహారం ఇవ్వడం, బాధపడుతున్నవారిని ఆదుకోవడం, ఒంటరిగా ఉన్నవారికి తోడుగా నిలవడం, తప్పిపోయినవారిని తిరిగి ప్రేమతో స్వీకరించడం---ఇవన్నీ క్రీస్తు చూపించిన ప్రేమకు ప్రతిరూపాలు. మన చుట్టూ ఉన్న సమాజంలో కూడా ఇలాంటి ప్రేమ, దయ, కనికరం ఎంతో అవసరం. మనకు భిన్నంగా ఆలోచించే వారిని దూరం చేయకుండా, వారిని అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలి. మనకు నచ్చని వ్యక్తిపట్ల కూడా మంచితనాన్ని చూపగలిగినప్పుడే మన విశ్వాసానికి నిజమైన అర్థం వస్తుంది. ప్రేమకు ప్రతిఫలం ఆశించకుండా చేయగలిగే సేవే నిజమైన సేవ. మనం ఎవరికైనా సహాయం చేసినప్పుడు వారు మనకు తిరిగి ఏదైనా చేయాలని ఆశించకూడదు. ఎందుకంటే నిజమైన ప్రేమ లెక్కలు వేసుకోదు. అది ఇచ్చినంతగా తగ్గదు; పంచుకున్న కొద్దీ మరింత పెరుగుతుంది. మన జీవితంలో ఎన్నో విషయాలను మార్చడానికి పెద్ద అవకాశాలు అవసరం లేదు. మన ఇంటి నుంచే ప్రారంభించవచ్చు. కుటుంబ సభ్యులను ప్రేమగా పలకరించడం, వృద్ధులను గౌరవించడం, పిల్లలను ప్రోత్సహించడం, బాధలో ఉన్నవారిని పరామర్శించడం, అవసరంలో ఉన్నవారికి చేతనైనంత సహాయం చేయడం---ఇవన్నీ ప్రేమను ఆచరణలో చూపించే మార్గాలే. క్రీస్తు మార్గం మాటల్లో కాదు... కనికరంతో నడిచే అడుగుల్లో కనిపిస్తుంది. మన హృదయంలో ప్రేమ ఉంటే అది మన మాటల్లో మాత్రమే కాకుండా మన చేతల్లో, మన ప్రవర్తనలో, మనం చేసే సేవలో కనిపించాలి. ఈ రోజుల్లో సమాజానికి కావాల్సింది ద్వేషాన్ని పెంచే మాటలు కాదు-ప్రేమను పంచే హృదయాలు. విమర్శించే స్వరాలు కాదు-ఆదుకునే చేతులు. తీర్పు చెప్పే మనసులు కాదు-క్షమించే హృదయాలు. మన ప్రేమ ఒకరి జీవితంలో వెలుగును నింపగలిగితే, అదే మన జీవితానికి గొప్ప అర్థం.

**వ్యాసకర్త...** ఏం మార్టిన్ సెయింట్ జాన్స్ చర్చ్ గుడిసి వారి పల్లి

## ప్రధాన కూడళ్లలో విస్తృత తనిఖీలు,

# అవగాహన కార్యక్రమాలు

**భద్రతా చర్యల్లో భాగంగా వాహనాల తనిఖీలు ముమ్మరం**

**సాయంత్రం వేళల్లో ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు**

**వాహనాల తనిఖీలతో పాటు ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు**

**ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై వాహనదారులకు సూచనలు**

**అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా**

**తిరుపతి ఆగష్టు 8 పల్లె సాక్షి :** తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు శనివారం సాయంత్రం వేళల్లో





ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. భద్రతా చర్యల్లో భాగంగా ప్రధాన కూడళ్లలో వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ వినియోగం తదితర అంశాలను పరిశీలించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా ప్రజలు, వాహనదారులకు రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణ, మహిళలు మరియు బాలల భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై అప్రమత్తత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజల భద్రతకు భంగం కలిగించే కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారని, ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరిస్తూ అనుమానాస్పద విషయాలు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలో తనిఖీలు, నిఘా, అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

# నక్కబండ కాలనీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## : ఏఐటీయూసీ, సీపీఐ డిమాండ్

**పుంగనూరు ఆగస్టు 8 పల్లె సాక్షి :** అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలోని నక్కబండ కాలనీలో ఎదురవుతున్న తీవ్ర పారిశుధ్య, తాగునీటి మరియు ఇళ్ల స్థలాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో, పాదయాత్ర నిర్వహించారు. స్థానిక కాలనీవాసుల ఫిర్యాదుల మేరకు ఏఐటీయూసీ పుంగనూరు పట్టణ కార్యదర్శి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ, నక్కబండ ప్రాంతంలో సరైన డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైనే పారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పారిశుధ్య లోపంపై మున్సిపల్ కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పుంగనూరు మున్సిపాలిటీ అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు.

**తీవ్ర తాగునీటి ఎద్దడి - నిలిచిపోయిన ఇళ్ల పట్టాలు:** కాలనీలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చిందని, ప్రజలు వేరే వాళ్ల ఇళ్ల దగ్గర నుండి నీటిని మోసుకొచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందని వెంకటరమణారెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పన్నులు కడితేనే కొళాయి కనెక్షన్లకు నీళ్లు



వదులుతామంటూ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా నక్కబండ కాలనీలో మెజారిటీ ప్రజలకు సొంత ఇళ్లు లేక అద్దె ఇళ్లలోనే కాలం వెళ్లదీస్తున్నారని పేర్కొన్నారు.

**హామీలను తుంగలో తొక్కిన ప్రభుత్వం:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు గ్రామీణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇస్తామని తప్పుడు హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కారని మండిపడ్డారు.

**ముట్టడికి పిలుపు:** కాలనీలో తక్షణమే డ్రైనేజీ కాలువలు నిర్మించి, మురుగునీటి సమస్యను నివారించాలని, అలాగే ఇళ్ల స్థలాలు, పట్టాలు లేని అర్హులందరికీ వెంటనే వాటిని మంజూరు చేయాలని సీపీఐ తరఫున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేద ప్రజలను సమీకరించి మున్సిపల్ ఆఫీస్, ఎమ్మార్వో ఆఫీస్, కలెక్టరేట్‌లను పెద్ద ఎత్తున ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రామ్మూర్తి, సహాయ కార్యదర్శి మున్నా, సీపీఐ నాయకులు ముబారక్‌ఉన్నిసా, ఆదెమ్మ, ముంతాజ్, శైలజ, రెడ్డిరాణి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలకడ మండలంలో టీబీ ముక్త్ భారత్-2.0లో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించిన ఉచిత ఛాతీ ఎక్స్-రే శిబిరాలు

# విజయవంతంగా ముగింపు

**832 మందికి ఉచిత ఛాతీ ఎక్స్-రే పరీక్షలు - 127 మందిలో అసాధారణ లక్షణాల గుర్తింపు**

**కలకడ పల్లె సాక్షి :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న టీబీ ముక్త్ భారత్--2.0 కార్యక్రమంలో భాగంగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లా





లెప్రసీ, టీబీ ఽ ఎయిడ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధిక గారి ఆదేశాల మేరకు, కలకడ మండలంలోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వారం రోజుల పాటు నిర్వహించిన ఉచిత డిజిటల్ ఛాతీ ఎక్స్-రే (Chest X-Ray) శిబిరాలు విజయవంతంగా ముగిశాయి. ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లలో నిర్వహించిన ఈ ప్రత్యేక ఛాతీ ఎక్స్-రే శిబిరాల్లో టీబీ లక్షణాలు ఉన్నవారితో పాటు టీబీ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్న అధిక ప్రమాద వర్గాలకు చెందిన వారిని కూడా పరీక్షించారు.

**832 మందికి ఉచిత ఎక్స్-రే పరీక్షలు...** వారం రోజుల పాటు నిర్వహించిన ఈ శిబిరాల ద్వారా మొత్తం 832 మందికి ఉచిత డిజిటల్ ఛాతీ ఎక్స్-రే పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో 127 మందిలో ఛాతీకి సంబంధించిన అసాధారణ లక్షణాలు గుర్తించబడ్డాయి. వీరిని తదుపరి మెరుగైన నిర్ధారణ పరీక్షలు మరియు వైద్యుల పరిశీలన కోసం సంబంధిత ఆరోగ్య కేంద్రాలకు రిఫర్ చేశారు. అవసరమైన వారికి తదుపరి దశలో కఫ పరీక్షలు, జదీహీూూ వంటి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, టీబీ నిర్ధారణ అయినట్లయితే వెంటనే చికిత్స ప్రారంభించే విధంగా ఆరోగ్య శాఖ చర్యలు చేపడుతోంది.

**టీబీ లక్షణాలు ఉన్నవారికి ప్రత్యేక స్క్రీనింగ్...** ఈ శిబిరాల్లో రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం, ఆకలి తగ్గడం, ఛాతీ నొప్పి, రక్తంతో కూడిన కఫం వంటి లక్షణాలు ఉన్నవారితో పాటు టీబీ రోగులతో సన్నిహితంగా ఉన్నవారు మరియు ఇతర అధిక ప్రమాద వర్గాలకు చెందిన వారికి ప్రత్యేకంగా స్క్రీనింగ్ నిర్వహించారు. టీబీని ప్రారంభ దశలోనే గుర్తించి, నిర్ధారణ అయిన ప్రతి రోగికి సకాలంలో పూర్తి చికిత్స అందించడం ద్వారా టీబీ వ్యాప్తిని అరికట్టవచ్చని అధికారులు తెలిపారు. ప్రజలు టీబీ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

**వాయల్పాడు టీబీ యూనిట్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ...** ఈ కార్యక్రమాన్ని వాయల్పాడు టీబీ యూనిట్ ఆధ్వర్యంలో సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ వై. నాగిరెడ్డి, ల్యాబ్ సూపర్వైజర్ భూపతి, వీూఎజూ రెడ్డప్ప పర్యవేక్షణలో నిర్వహించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు (జుూలు), ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ అవగాహన కల్పిస్తూ, అర్హులైన వారిని శిబిరాలకు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు.

**శిబిరాన్ని సందర్శించిన జోహార్ బాబు...** ఈ సందర్భంగా ఎర్రకోటపల్లి డాక్టర్ జోహార్ బాబు మరియు డాక్టర్ ఇమ్మానుయేల్ గారు ఆకస్మికంగా శిబిరాన్ని సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న ఛాతీ ఎక్స్-రే పరీక్షల తీరును పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ శిబిరాలను విజయవంతంగా నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందిని ఆయన అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**ప్రజల భాగస్వామ్యంతో టీబీ నిర్మూలనకు కృషి...** టీబీ ముక్త్ భారత్--2.0 లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అధికారులు తెలిపారు. టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీ నిర్ధారణ అయిన రోగులకు ప్రభుత్వం ఉచితంగా అందించే చికిత్సను పూర్తి కాలం క్రమం తప్పకుండా తీసుకోవాలని, కుటుంబ సభ్యులు మరియు సమాజం కూడా వారికి సహకరించాలని అధికారులు కోరారు. ఈ వారం రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక ఛాతీ ఎక్స్-రే శిబిరాలను విజయవంతం చేయడంలో సహకరించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది మరియు ప్రజలకు ఆరోగ్య శాఖ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. "టీబీని గుర్తిద్దాం -- చికిత్స పొందుదాం -- టీబీని నిర్మూలిద్దాం" అనే సందేశంతో టీబీ ముక్త్ భారత్--2.0 కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# సిఎంకు ఒకటీక కార్యకర్త లేఖ

**పల్లె సాక్షి న్యూస్ :** గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారికి నాపేరు పటాన్ రహంతుల్లా పీలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్, జిల్లా మైనారిటీ కార్యదర్శి. నేను తెలియజేయడం ఏమనగా ycp నాయకులు మెగా DSC కి అక్రమాలు జరుగుతున్నాయి అన్నారు కదా. అదే



వైసీపీ నాయకులుకు మేం సవాలు విసురుతున్నాం అని నారా లోకేష్ చెప్పారు కదా. ఆ సవాలు ను స్వీకరించండి. పీలేరు లో 3 రోజుల నుంచి దీక్ష చేస్తున్నారు.ఆ తర్వాత భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ అయింది అని ప్రజలకు ఏమేమో తప్పుడు ప్రచారం చెప్తున్నారు.మీ లాగా వేల కోట్లు,లిక్కర్ మాఫియా, భూములు అక్రమాలు, వైసీపీ నాయకులుకు చేసినట్లు మేం చేయలేదు. పీలేరు లో దాదాపు 400ఎకరాల కు పైగా ఆక్రమణకు గురయ్యాయి.అది కూడా త్వరలో బయటపెడుతం. మదనపల్లి లో చూసిన వేల ఎకరాలు, పుంగనూరు లో చూసిన వేల ఎకరాలు, ఎక్కడ చూసినా అక్రమాలు చేశారు.ఫ్రీ బస్ లో వేల మంది స్త్రీలు ప్రయాణం చేస్తున్నారు.మా మీద ఎటువంటి ఆరోపణలు లేకపోయినా మీరు కావాలనే ఏదో ఒకటి చెప్తున్నారు.మీరు ఎక్కడికి రమ్మని మేం వచ్చేదానికి సిద్ధం గా ఉన్నాం.మా సవాలుకి మీరు స్పందించండి. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ ఇలాంటివి 5 సంవత్సరాలలో మీ జగన్ మోహన్ రెడ్డి ఏమైనా చేశాడా,అది ఎఙూ నాయకులికి కనిపించలేదా.మీ ప్రభుత్వం ఉన్నప్పుడు మా్ఎజూ నేతలకు రోడ్డుమీదకి రానివ్వలేదు.మా ప్రభుత్వం లో మీకురోడ్డు మీదకి రానిచ్చం,గ్రాజ,వీూజ వశ్రీవష్ఆశీఅ మేం జరుపుతాం జరిపి 70,80% మేం గెలుస్తాం.అని సవాలు చేస్తున్నాం.మా సవాలుకి మీరు రెడీగా ఉండండి. సమయం, స్థలం మీరు చెప్పిన చోటకి మేం వస్తాం.

పల్లె సాక్షి



## విద్యార్థుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి: మార్గాని భరత్‌రామ్**

**డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి- మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి**

**రాజమహేంద్రవరం పల్లె సాక్షి** : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేసిందని రాజమహేంద్రవరం మాజీ ఎంపీ, వైసీపీ




జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్ ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించ కపోవడంతో కళాశాలలు విద్యార్థులను పరీక్షలకు అనుమతించకపోవడం ఆందోళనకరమన్నారు. ఈ పరిస్థితుల కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మోరంపూడి జంక్షన్ ఫ్లైఓవర్ వద్ద భరత్‌రామ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి అందించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని భరత్‌రామ్ డిమాండ్ చేశారు. అక్రమాలు వెలుగులోకి వస్తాయనే భయంతోనే సీబీఐ విచారణకు ప్రభుత్వం వెనుకాడుతోందని ఆరోపించారు. విచారణ పూర్తయ్యే వరకు వైసీపీ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మెడికో ప్రియాంక కేసులో నిందితులను మూడు రోజుల పాటు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. నిందితులకు ఎవరి అండ ఉందో, ఎస్‌హెచ్‌ఓపై ఎవరి ఒత్తిడి ఉందో సమగ్రంగా విచారించాలని డిమాండ్ చేశారు. కేసులో బలమైన సెక్షన్లు నమోదు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. మోరంపూడి ఫ్లైఓవర్‌ను తాను ఎంపీగా ఉన్న సమయంలో నిర్మించామని, కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్నా సర్వీస్ రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడం దారుణమన్నారు. సర్వీస్ రోడ్లు లేక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దీక్షకు బీసీ జేఏసీ ఉభయ రాష్ట్రాల చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, జీవీ సుందర్ తదితరులు సంఘీభావం తెలిపారు.

## విశ్వాసానికి నిలువెత్తు రూపం..

**బొమ్మవరం వికాసానికి వైతాళికుడు**

**రైల్వే కోడూరు పల్లె సాక్షి** : కాలాలు కరిగిపోవచ్చు..కానీ కొన్ని అనుబంధాలు మాత్రం సమయానికి లొంగక మరింత బలీయంగా రూపాంతరం చెందుతాయి. ముక్కా రూపానంద రెడ్డి కుటుంబానికి అత్యంత ఆప్తుడిగా, నీడలా నిలిచే నమ్మిన బంటు గడ్డం చెంగల్ రాజు ప్రస్థానం



ఇప్పుడు గ్రామీణ ప్రగతికి సరికొత్త ఊపిరి పోస్తోంది. ఒక విశ్వసనీయ అనుచరుడిగా ఆ కుటుంబం తనపై ఉంచిన అపరిమితమైన నమ్మకాన్ని కాపాడుకుంటూనే, ఆ చెరగని బంధాన్ని ప్రజా సంక్షేమానికి, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మలిచిన తీరు బొమ్మవరం నేలపై కళ్లకు కడుతోంది. అధిష్టాన ఆశయాలను గుండెల్లో పదిలపరుచుకుని, రూపానంద రెడ్డి కుటుంబ మార్గదర్శకత్వంలో బొమ్మవరం రూపురేఖలను సమూలంగా మార్చడమే ధ్యేయంగా ప్రగతి అడుగులు వేస్తున్నారు. రాజకీయాల్లో కేవలం హోదాలు, పదవులు మాత్రమే ప్రామాణికం కాదని, ఏళ్ల తరబడి సంపాదించుకున్న నిష్కల్మషమైన విశ్వాసమే నిజమైన నాయకత్వానికి బలమైన పునాది అని చెంగల్ రాజు తన క్షేత్రస్థాయి కార్యాచరణ ద్వారా నిరూపిస్తున్నారు. ఊరిలో దశాబ్దాలుగా వేధిస్తున్న గతుకుల బాటలకు శాశ్వతంగా మంగళం పాడుతూ నాణ్యమైన సీసీ రహదారులతో రాకపోకలను సుగమం చేయడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటుతో పల్లెలో కాంతులు నింపడం ఆయన పట్టుదలకు అద్దం పడుతోంది. విద్యారంగంలో మౌలిక సదుపాయాల కల్పనకై అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ బడుల బలోపేతానికి కీలక సూత్రధారిగా నిలుస్తున్నారు. విద్యావంతుడికే సొంతమైన పరిణతితో సమస్యల మూలాలను విశ్లేషించి ప్రణాళికాబద్ధంగా పరిష్కరించే నేర్పు, పాలనా యంత్రాంగాన్ని సమర్థవంతంగా పరుగులు తీయించే చొరవ స్థానికంగా అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ముక్కా కుటుంబం చూపే వాత్సల్యం, వారిపై ఉన్న చెక్కుచెదరని ప్రేమాభిమానాలే కొండంత బలముగా ప్రతి కార్యకర్తను పేరుపేరునా కలుపుకుపోతూ నిత్యం జనంలోనే నిలుస్తున్నారు. ముక్కా కుటుంబ ఆశయ సాధనలో విశ్వాస పాత్రుడిగా ఉంటూనే, కష్టపడే తత్వంతో గ్రామాభివృద్ధికి చోదక శక్తిగా మారుతున్న ఈ నమ్మిన బంటు శైలి పార్టీ వర్గాల్లో నూతనోత్సాహాన్ని నింపుతోంది.

## 20 మందిని కూర్చోబెట్టి విద్యార్థుల ఉద్యమమంటారా..?

**విద్యార్థుల పేరుతో రాజకీయ ప్రచారమా..?**

**మోరంపూడి ఫ్లైఓవర్ వద్ద భరత్‌రామ్ దీక్షపై విమర్శలు**

**రాజమహేంద్రవరం పల్లె సాక్షి** : విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అంటూ మోరంపూడి ఫ్లైఓవర్ వద్ద మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్ చేపట్టిన దీక్షపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొద్దిమంది కార్యకర్తలను కూర్చోబెట్టి దానిని విద్యార్థుల ఉద్యమంగా ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల సమస్యలపై నిజంగా పోరాటం చేయాలంటే విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలను భాగస్వామ్యం చేసి ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమం నిర్వహించాలని సూచిస్తున్నారు. కేవలం రాజకీయ నాయకులు, కొద్దిమంది అనుచరులతో దీక్ష చేపట్టి, వేలాది మంది విద్యార్థుల సమస్యలకు తామే ప్రతినిధులమని చెప్పుకోవడం సరికాదని విమర్శిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు అత్యంత సున్నితమైన అంశమని, దానిని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించకుండా సంబంధిత అధికారులను కలిసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిర్మాణాత్మకంగా కృషి చేయాలని పేర్కొంటున్నారు. విద్యార్థుల కోసం చేపట్టిన దీక్ష అయితే విద్యార్థులే ముందుండాలని, వారి సమస్యలపై వారి గొంతుకే ప్రాధాన్యం ఇవ్వాలని విమర్శకులు అంటున్నారు. రాజకీయ కార్యక్రమానికి విద్యార్థుల పేరును ఉపయోగించడం ఎందుకని, దీనిపై భరత్‌రామ్ సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## భాకరాపేటలో వైఎస్ఆర్‌సీపీ రిలే, నిరాహార దీక్షలు

**డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి...అర్హులకు న్యాయం జరిగే వరకు పోరాటం**

**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పదవికి రాజీనామా చేయాలి...చెవిరెడ్డి మోహిత్ రెడ్డి డిమాండ్**

**భాకరాపేట పల్లె సాక్షి** : డీఎస్సీ-2025 నియామకాల్లో అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని, నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో శని వారం భాకరాపేటలో రిలే, నిరాహార దీక్షలు చేపట్టారు. చిన్నగొట్టిగల్లు, ఎర్రా వారిపాళెం మండలాలకు చెందిన పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో హాజరై దీక్షల్లో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన దీక్షకు సంఘీ బావం తెలిపేందుకు వచ్చిన రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే సీబీఐ విచారణకు స్వచ్ఛందంగా అంగీకరిస్తూ కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన నేపథ్యంలో.. డీఎస్సీ వ్యవహారం లో నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా రాజీనామా చేయాలని మోహిత్ రెడ్డి డిమాండ్ చేశారు. చంద్రబాబు




ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని ఆరోపించారు. డీఎస్సీ వ్యవహారం లో అర్హత ఉన్న అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, తప్పుడు జీఓతో కొందరికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు. అర్హత కోల్పోయిన అభ్యర్థులందరికీ న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. గత రెండేళ్లలో ప్రభుత్వ వైఫల్యాలతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. చంద్రగిరి నియోజక వర్గం నుంచే ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. కబ్జాలు, ఆక్రమణలు, అవినీతి, అక్రమాలను ప్రజల ముందుకు తీసుకువస్తామన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించు కోలేరని హెచ్చరించారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు వైఎస్ఆర్‌సీపీ నేతల పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమం లో యుగంధర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సింహాల మోహన, నాగార్జున రెడ్డి, సాకిరి భూపాల్, రమణ, గురుశంకర, కృష్ణమూర్తి, రమేష్, ఎర్ర మహేశ్వర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి సునీల్, జైపాల్, శేఖర్ నాయుడు, ముని రెడ్డి, క్రాంతి, హరినాథ్, చెంగల్ రెడ్డి, వెంకట్ సిద్దులు, హరినాథ్ రెడ్డి, దేవేంద్ర, నరేష్, శంకర్ రెడ్డి, బాబీ, పార్థు, బాల సుబ్రహ్మణ్యం, రఘునాథ్ రెడ్డి, ఆది నారాయణ రెడ్డి, షాబాద్, సాదిక్, మణి, సుధాకర్, సీతాపతి, బాలాజీ, సునీల్, సన్నీ, రాజా రెడ్డి, సుధీర్, నాగులేశు, శ్రీనివాసులు రెడ్డి, నాగి రెడ్డి, రవి, అక్బర్, చిన్నబాబు మరియు వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 20 నిమిషాల్లో రూ.10 లక్షల ఆభరణాల రికవరీ..

**రాయచోటి పోలీసులకు ఎస్పీ అభినందనలు**

**రాయచోటి పల్లె సాక్షి** : రాయచోటికి చెందిన షేక్ మెహరాజ్ ఆటోలో మరిచిపోయిన రూ.10 లక్షల విలువైన (6 తులాల బంగారం, 30 తులాల వెండి) బ్యాగ్‌ను అర్బన్




పోలీసులు సీసీటీవీల సాయంతో కేవలం 20 నిమిషాల్లోనే కనుగొన్నారు. రికవరీ చేసిన ఈ ఆభరణాలను ఇన్‌స్పెక్టర్ బి.వి.చలపతి, ఎస్ఐ విష్ణువర్ధన్ తక్షణమే బాధితురాలికి సురక్షితంగా అప్పగించారు. సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించి మెరుపు వేగంతో స్పందించిన రాయచోటి పట్టణ పోలీసులను జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్, ప్రత్యేకంగా అభినందించారు.

## సర్వేపల్లిలో ముగిసిన వైఎస్సార్‌సీపీ రిలే నిరాహార దీక్షలు

**డీఎస్సీ అవకతవకలపై పోరాటం కొనసాగిస్తాం: కాకాణి**

**నెల్లూరు పల్లె సాక్షి** : సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండల కేంద్రంలో డీఎస్సీ అవకతవకలను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహించిన రిలే



నిరాహార దీక్షలు విజయవంతంగా ముగిశాయి. మూడో రోజు దీక్షలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితతో పాటు యువత, నిరుద్యోగులు, విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకాణి పూజిత మాట్లాడుతూ.. డీఎస్సీలో నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగిస్తామని, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజలు, నిరుద్యోగుల సమస్యలపై ఎప్పటికీ గళం విప్పుతామని స్పష్టం చేశారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దీక్షలో పాల్గొన్న యువత, నిరుద్యోగులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని వైఎస్సార్‌సీపీ నేతలు స్పష్టం చేశారు.

## సూర్యతేజ కళాశాలలో... బాలికల భద్రతకు ప్రాధాన్యం

**ఆరోపణలపై విద్యార్థినులను ఆరా తీసిన నిరుద్యోగ పోరాట సమితి అధ్యక్షుడు సూర్యం**

**టెక్కలి పల్లె సాక్షి** : టెక్కలిలోని సూర్యతేజ కళాశాలలో బాలికల భద్రతపై ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి అధ్యక్షుడు తలసముద్రం సూర్యం శుక్రవారం కళాశాలను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. కళాశాలకు సంబంధించి ఇటీవల వస్తున్న లైంగిక వేధింపుల ఆరోపణలపై విద్యార్థినులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ.. కళాశాలలో తమకు ఎలాంటి భద్రతా సమస్యలు లేవని, తాము సురక్షితంగానే ఉన్నామని తెలిపారు. కరస్పాండెంట్ దానేటి పద్మజ ఉదయం నుంచి సాయంత్రం వరకు తమతోనే ఉంటూ తమ భద్రత, విద్యాభ్యాసంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని చెప్పారు. ఇప్పటివరకు కళాశాలలో తమకు ఎలాంటి ఇబ్బందికర సంఘటనలు ఎదురుకాలేదని స్పష్టం చేశారు. బయట జరిగిన కొన్ని ఘటనలను కళాశాలకు ఆపాదిస్తూ ప్రచారం జరుగుతోందని విద్యార్థినులు పేర్కొన్నారు. తమకు అధ్యాపకులు క్రమం తప్పకుండా తరగతులు నిర్వహిస్తున్నారని, సెమినార్లు, తల్లిదండ్రుల సమావేశాలు కూడా నిర్వహిస్తున్నారని తెలిపారు. కళాశాలలో తమకు ఎలాంటి ఫిర్యాదులు లేవని వెల్లడించారు. విద్యార్థినులతో మాట్లాడిన అనంతరం సూర్యం కళాశాలలో భద్రతా పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల యాజమాన్యంతో కూడా మాట్లాడారు. కరస్పాండెంట్ దానేటి పద్మజ మాట్లాడుతూ.. విద్యార్థినుల భద్రత విషయంలో తాము నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమపై నమ్మకంతో పిల్లలను కళాశాలకు పంపుతున్నారని చెప్పారు. కొందరు చేస్తున్న ఆరోపణల వల్ల కళాశాల ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలకు అవసరమైన అనుమతులు ఉన్నాయని, నిబంధనలను పాటిస్తూ గత 20 ఏళ్లుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకుడు జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ వజ్రప్రహార్.. విస్తృత తనిఖీలు

**53 మందికి డ్రగ్స్ పరీక్షలు.. అన్నీ నెగిటివ్**

**మదనపల్లి పల్లె సాక్షి** : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మదనపల్లె డీఎస్పీ ఎం.బుచ్చిరాజు నేతృత్వంలో పోలీసులు 'ఆపరేషన్ వజ్రప్రహార్' నిర్వహించారు. అంగళ్లు ప్రాంతంలోని మిట్స్, విశ్వం ఇంజినీరింగ్ కళాశాలల పరిసరా ల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. పీజీ హాస్టళ్లు, అద్దె ఇళ్లతో పాటు అనుమా నాస్పద ప్రాంతాల్లో 105 మంది పోలీసు సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. డ్రోన్ కెమెరాల ద్వారా కూడా పరిసర ప్రాంతాలపై నిఘా ఏర్పాటు చేశారు. తనిఖీల్లో



సరైన పత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమానితులకు నిర్వహించిన 53 డ్రగ్స్ పరీక్షల్లో అన్ని నెగిటివ్‌గా వచ్చినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం యువత, స్థానికులతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు సూచించారు.

## బెంగళూరులో అఖిలభారత జాతీయ ఓబీసీ 11వ మహాసభ..

**ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక రాష్ట్ర సీఎం డీకే శివకుమార్..**

**హాజరైన ఏపీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జేఏసీ కన్వీనర్.. రాయల్ బాబు రాజేంద్రప్రసాద్..**

**మదనపల్లి పల్లె సాక్షి** : బెంగళూరులోని డాక్టర్ మన్మోహన్ సింగ్ సిటీ యూనివర్సిటీ ఆడిటోరియంలో శనివారం ఓబీసీ 11వ మహాసభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్ణాటక సీఎం డీకే శివకుమార్ హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర జేఏసీ కన్వీనర్ రాయల్ బాబు రాజేంద్రప్రసాద్ ఇదే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయల్ బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జనగణలో సమగ్ర కుల జనగణన చేపట్టాలని తెలిపారు. జనాభా దామాషా నిష్పత్తి ప్రకారం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. 3.33%




మహిళా రిజర్వేషన్లు ఓబీసీ మహిళలకు సబ్ కోట కేటాయించాలని డిమాండ్ చేశారు. బీపీ మండల్ సిఫార్సులు వెంటనే అమలు చేయాలని, బీసీలను ఏబిసిడిలుగా వర్గీకరించాలని తెలియజేశారు. రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు విధించిన 50% పరిమితిని తీసివేయాలని కోరారు. వీటితోపాటుగా జాతీయ ఓబీసీ 11వ మహాసభ ముఖ్య ఉద్దేశం ఓబీసీలకు విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో జనాభా దామాషా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాల్లో మా వాటా మాకు దక్కాలి, బీపీ మండల్ సిఫార్సులు వెంటనే అమలు చేయాలని రాయల్ బాబు రాజేంద్రప్రసాద్ విన్నవించారు. జె

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

# మెగా డీఎస్సీపై దుష్ప్రచారానికి ఉపాధ్యాయుల గర్జన

**ఆత్మగౌరవ ర్యాలీతో జగన్ ఆరోపణలకు దీటైన సమాధానం...టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీమతినరవ శశిరేఖ**

**పెద్దకడబూరు,ఆగష్టు 08(పల్లెసాక్షి) :** మెగా డీఎస్సీ నియామకాలపై వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలకు కర్నూలులో ఉపాధ్యాయులు నిర్వహించిన ఆత్మగౌరవ ర్యాలీ దీటైన సమాధానం ఇచ్చిందని టీడీపీ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ అన్నారు. శనివారం పెద్దకడబూరులోని తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మెగా డీఎస్సీ ద్వారా 16,347 మంది ఉపాధ్యాయులు నెలల తరబడి కష్టపడి చదివి, పరీక్షల్లో ప్రతిభతో ఉద్యోగాలు సాధించారని తెలిపారు.ఆధారాలు లేకుండా అక్రమాల ఆరోపణలు చేయడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని మండిపడ్డారు.డీఎస్సీలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న జగన్



ఎవరికి,ఎక్కడ,ఎలా అన్యాయం జరిగిందో ఆధారాలతో ప్రజల ముందు నిరూపించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందన్నారు. 2019--2024 మధ్య వైసీపీ ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు కల్పించిందో జగన్ సమాధానం చెప్పాలని ఆమె ప్రశ్నించారు.రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులపై విషప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. మెగా డీఎస్సీపై అనుమానాలు ఉంటే ఆధారాలతో ఈ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ముందుకు రావాలనిటీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ డిమాండ్ చేశారు.

## బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో...

# మూడో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

**నిజాయితీ ఉంటే డీఎస్సీపై సీబీఐ విచారణ వేయండి...అవుకు మండల వైఎస్సార్సీపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి**

**బనగానపల్లె ఆగస్టు 8 పల్లె సాక్షి :** బనగానపల్లె పట్టణంలో డీఎస్సీ 2025 ఉపాధ్యాయ నియామకాలను నిజాయితీగా



నిష్పక్షపాతంగా నిర్వహించామని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వానికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ధైర్యం ఉంటే సీబీఐ విచారణకు ఆదేశించి తమ నిజాయితీని నిరూపించుకోవాలి అని మాజీ ఎమ్మెల్యే కాటసాని డిమాండ్ చేశారు. డీఎస్సీ అభ్యర్థులకు జరిగిన అన్యాయంపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బనగానపల్లె వైఎస్ఆర్సిపి కార్యాలయం ఎదురుగా మూడో రోజు రిలే నిరాహార దీక్షలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నాయకత్వంలో అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ దీక్షలు కొనసాగుతున్నాయి. మూడో రోజు దీక్షలకు బనగానపల్లె మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, నిరుద్యోగ యువత, విద్యార్థి సంఘాలు,



విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూరాష్ట్రంలో దాదాపు 4 లక్షల మంది అభ్యర్థులు రాత్రింబవళ్లు కష్టపడి డీఎస్సీ పరీక్షలు రాశారన్నారు. అయితే ప్రభుత్వం మాత్రం స్పోర్ట్స్ కోటా పేరుతో అర్హత లేని వారికి అడ్డగోలుగా నియామకాలు చేపట్టిందని ఆరోపించారు. అక్రమాలు వెలుగులోకి వచ్చాక హడావుడిగా 475 జీవోను రద్దు చేయడంలో ఉన్న ఆంతర్యమేమిటి అని సూటిగా ప్రశ్నించారు.

**న్యాయం జరిగే వరకు పోరాటం ఆగేది లేదు:** బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటమాడారని విమర్శించారు. అభ్యర్థుల ఆరోపణలు,అభ్యంతరాలను



పరిగణనలోకి తీసుకోకుండా అలసత్వం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంత వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం ఆపదని, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసే వరకు ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి అంబాటి రవికుమార్ రెడ్డి జనార్దన్ రెడ్డి ఎర్రగుడిరామ సుబ్బారెడ్డి గోపవరం రా గోపాల్ రెడ్డి బలిజ రమణ ఆకుల జస్వంతారెడ్డి హుస్సేన్ మెకానిక్ శేఖర్ గౌండ శివ నారాయణ చంటి నాగ లింగప్ప రఘునాథరెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ పైరయ్య ఆంజినేయస్వామి రాతిశిల

# ముఖద్వారానికి విరాళం

**బసలదొడ్డి గ్రామానికి చెందిన బొంపల్లి చిన్న అయ్యప్ప రూ, 50.000 వేలు విరాళం**

**ఆలయ అర్చకులు రామకృష్ణ స్వామి విరాళ దాతకు ప్రత్యేక పూజలు**

**పెద్దకడబూరు ఆగష్టు 08 (పల్లెసాక్షి) :** మండలం పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ వ్యాసరాయ ప్రతిష్టత శ్రీ పైరయ్య ఆంజనేయస్వామి దేవస్థాన రాతిశిల ముఖ ద్వారా నిర్మాణానికి



బసలదొడ్డి గ్రామానికి చెందిన బొంపల్లి చిన్న అయ్యప్ప కుమారుడు వీరారెడ్డి రాతిశీల ముఖ ద్వార నిర్మాణానికి 50.000 వేల విరాళం శనివారం ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ స్వామి మరియు ఆలయ సభ్యులు పరసాని అన్నమయ్య చేతులుకు అందజేయడం జరిగిందని తెలిపారు.స్వామి వారికి విరాళం అందించిన దాతలకు ఫలమంత్రాక్షితలతో స్వామివారి వస్త్రము ఫోటోతో ఆశీర్వదించడం జరిగిందని అలాగే కుటుంబంపై ఆ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా నిండు దీవెనలు ఉండాలని స్వామివారిని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ పైరయ్య ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోసిగిలో (స్మశాన వాటిక)కు వెళ్లే దారి

# అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు

**కోసిగి టుడే (పల్లె సాక్షి) ఆగష్టు 08 :** మేజర్ పంచాయతీ కోసిగి టౌన్ లో బీరప్ప గుడి నుండి స్మశానంకు వెళ్లే ప్రధాన రహదారి పరిస్థితి నడవడానికి వీలు లేకుండా దారి అంతా మట్టి, చెత్తతో నిండి ఉంది.వ్యర్థాలు. రోడ్డుపై పెద్ద ఎత్తున ప్లాస్టిక్ టేపులు, కవర్లు, ఇతర వ్యర్థాలు పేరుకుపోయాయి.



**పందుల సంచారం:** ఆ ప్రాంతంలో పందులు స్వేచ్ఛగా తిరుగుతూ మరింత అపరిశుభ్రతను కలిగిస్తున్నాయి. మురుగు కాలువ: పక్కనే తెరిచి ఉన్న మురుగు నీటి కాలువ ప్రవహిస్తూ, చుట్టుపక్కల దుర్వాసన మరియు దోమల నివాసంగా మారింది. స్థానిక పంచాయతీ అధికారులకు స్మశానానికి వెళ్లే దారి కాబట్టి కనీసం మట్టి రోడ్డును సమం చేయడం లేదా సిమెంట్ రోడ్డు వేయాలని కోరడం.రెగ్యులర్ క్లీనింగ్: అక్కడ ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లడం.ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

## వర్షాభావంతో కర్ణాటకకు

# వలస బాట పట్టిన కూలీలు...








**కోసిగి,టుడే (పల్లె సాక్షి) ఆగస్టు 08,** వర్షాభావ పరిస్థితులతో పంటలు పండక, స్థానికంగా ఉపాధి దొరక్క కోసిగి మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బతుకుదెరువు కోసం నిత్యం వందలాది మంది రైతు కూలీలు ఉదయమే 7 గంటలకు బయలుదేరి రాత్రి 9 గంటలకు తిరిగి గ్రామానికి చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది .కోసిగి రైల్వే స్టేషన్ నుంచి రైళ్ల మార్గంలో పక్క రాష్ట్రమైన కర్ణాటకకు రాయచూర్ సైదాపూర్ కు కూలి పనులకు వెళ్తున్నారు.పిల్లాపాపలతో అన్నం చద్ది మూటలు కట్టుకొని వెళ్తున్న వీరి పరిస్థితిపై అధికారులు స్పందించి స్థానికంగా పనులు కల్పించాలని అలాగే కోసిగి మండలాన్ని కరువు ప్రాంతంగా గుర్తించాలని కోరుతున్నారు.

## సొంత పార్టీ కార్యకర్తలకు కండువాలు వేసి

# వైసిపి కార్యకర్తలు అని చెప్పుకోవడం సిగ్గుచేటు..

**వైసీపీ జిల్లా కార్యదర్శి పి మురళీ మోహన్ రెడ్డి ఎద్దేవా..**

**తమ పార్టీ వారికే కండువాలు కప్పడం విడ్డూరం**

**కోసిగి టుడే ( పల్లె సాక్షి) ఆగస్టు 08,** మొన్న తెలుగు దేశం పార్టీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి గారి సమక్షంలో కోసిగి మండలం నేలకోసిగి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు పార్టీని వీడి తెలుగు దేశం పార్టీలో చేరినారని చెప్పుకోవడం సిగ్గుచేటు అని వైసీపీ జిల్లా కార్యదర్శి పి మురళీ మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం తన స్వగృహంలో ఆయన మాట్లాడుతూ,తెలుగుదేశం పార్టీ కండువాలు వేసుకున్న వారిలో పశువుల గోవిందరెడ్డి,పశువుల రంగారెడ్డి, పశువుల తిక్కయ్య,బీమాగౌని వీరారెడ్డి,భీమగౌని నాగరాజు,పశువుల హనుమంతు,దుబ్బోరి హనుమంతు, దొబ్బోరి ఓంకార్,హరిజన చౌటయ్య వీళ్ళందరూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉంటూ రాఘవేంద్రరెడ్డి కోసం 2024 ఎలక్షన్స్ లో పనిచేసిన విషయం అందరికీ తెలిసిందే అని,మళ్లీ తమ పార్టీకి చెందిన వారికే కండువాలు వేసి( వైసిపి పార్టీకి చెందిన వాళ్లు అని చెప్పుకోవడం సిగ్గుచేటు) అంటూ,తెలుగుదేశం పార్టీకి చెందిన ఐడి కార్డులను విడుదల చేశారు.అలాగే నేలకోసిగి గ్రామంలో జీవనోపాధి అయినా కొండల్లో రాయి కొట్టుకొని బతుకే వాళ్ళను భయపెట్టి కరెంటు కలెక్షన్ ఇప్పిస్తామని అదే గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు తిమ్మప్ప మా రాఘవేంద్ర రెడ్డి గారి దగ్గరకు వస్తే,మీకు కరెంటు కనెక్షన్ ఇప్పిస్తానని నమ్మబలికి,పార్టీ కండువాలు వేసి వీళ్ల వైసిపి వాళ్ళు అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.అభివృద్ధిని చూసి పార్టీలో చేరినారని గొప్పలు చెప్పుకోవడం కాదని,నేలకోసిగిని అభివృద్ధి ఎవరు చేశారు అనేది ప్రజలకు తెలుసని, త్రాగడానికి దాదాపుగా నాలుగు కిలోమీటర్ల నుంచి బోరు వేయించి పైపులైను ద్వారా త్రాగడానికి నీరు అలాగే గ్రామంలో దాదాపుగా 30లక్షల రూపాయలతో సిసి రోడ్లు వేయించిన ఘనత బాలనాగిరెడ్డి కి దక్కుతుందని,ఈరోజుకి కూడా పైప్ లైన్,బోరు వేయించి చేసిన పథకానికి కూడా కరెక్ట్ గా కూటమి ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఇకనైనా ఇలాంటి వాటికి స్వస్తి పలికి, గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మురళీ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి

# కోడూరు బాలనరసింహుడు

**బనగానపల్లె ఆగస్టు 8 పల్లె సాక్షి :** బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం మెట్టుపల్లె గ్రామానికి చెందిన కోడూరు బాల నరసింహుడు (ఎర్రోడు) ను వైఎస్సార్సీపీ



రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గా నియమించినందుకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డికలిసి పూల బోకెను అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసిన కోడూరు బాలనరసింహుడు తన మీద నమ్మకంతో రాష్ట్ర పదవిని అందించిన వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ,పదవి రావడానికి అన్ని విధాల సహకారం అందించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రుణ పడి ఉంటాను అని నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తాను అని తెలిపారు... ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాగముని,శేషు, బాల నాగయ్య, బక్కెన్న,మధుసూదన్, కిట్టు, జి.కిట్టు, మద్దయ్య,తదితరులు పాల్గొన్నారు..

## గిరిజన పాఠశాలలు, గ్రామాల్లో ఘనంగా

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహించాలి**

**నంద్యాల (పల్లె సాక్షి) ఆగస్టు 08,** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 09వ తేదీన నంద్యాల జిల్లాలోని అన్ని గిరిజన పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకుల



పాఠశాలలు, వసతి గృహాలు, గిరిజన గ్రామాల్లో పండుగ వాతావరణంలో ఘనంగా వేడుకలు నిర్వహించాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జూమ్ సమావేశం నిర్వహించి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, వసతి గృహాల వార్డెన్లకు పలు సూచనలు చేశారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ఆచార వ్యవహారాలు, జీవన విధానం ప్రతిబింబించేలా కార్యక్రమాలను రూపొందించి విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, వసతి గృహాలు మరియు గిరిజన గ్రామాల్లో విద్యార్థులు, యువత, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాలను ఉత్సాహభరితంగా నిర్వహించాలని తెలిపారు. గిరిజనుల వారసత్వాన్ని, వారి ప్రత్యేక సంస్కృతిని భావితరాలకు పరిచయం చేసే విధంగా కార్యక్రమాలు ఉండాలని పేర్కొన్నారు.అలాగే, ఆగస్టు 09న నిర్వహించనున్న జిల్లా స్థాయి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు నంద్యాల జిల్లా పరిధిలోని గిరిజన సంఘాల నాయకులు, ప్రతినిధులు, గిరిజన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోరారు.

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com